ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ బుధవారం | 24 డిసెంబర్ 2025 | ■ 13 పేజీలు

■ ఏజెన్సీ ప్రాంతాల్లో గణనీయంగా పడిపోయిన ఉష్ణోగ్రతలు
■ సిర్పూర్ (యూ)లో 4.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు..
■ 6 డిగ్రీల స్థాయిలో ఉష్ణోగ్రతలతో గజగజ
■ బేలలో 6.2 డిగ్రీలు..
■ తిర్యాణి, సిర్పూర్ (యు)లో 8 డిగ్రీలు
■ మంచుదుప్పట్లో మన్యం వాసులు
■ చలి తీవ్రతతో పంటలకు తీవ్ర నష్టం..



వైవిధ్య జిల్లా ఆదిలాబాద్, ఎండకాలం ఎండలు, వర్షకాలం వర్షాలు, చలికాలం చలి.. ఇలా తీవ్రమైన చలితో ఆదిలాబాద్ మన్యం వణుకుతున్నది. రెండు రోజులుగా చలితో పాటు ఈదురుగాలుల కారణంగా జిల్లా ప్రజలు గజగజ వణుకుతున్నారు. తెలంగాణలోనే అత్యంత ఉష్ణోగ్రతలు ఉమ్మడి జిల్లాలో నమోదవుతున్నాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ)లో 4.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. వాతావరణంలో మార్పుల కారణంగా వృద్దులు, చిన్న పిల్లల ఆరోగ్యంపైనే తీవ్ర ప్రభావం పడే అవకాశాలున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

### కనిష్ఠం.. బయటికెళ్లాలంటే కష్టం

# చలిచలిగా !

---

## కలెక్టరేట్ ఎదుట

# ఆదివాసుల ధర్నా



### కుమ్రం భీం కాలనీ ఆదివాసులను భయపెడుతున్న దుండగులను శిక్షించాలని డిమాండ్

తుడుం దెబ్బ ఆధ్వర్యంలో మంగళవారం ఆదివాసులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేసారు.కుమ్రంభీం కాలనిలో నివసిస్తున్న ఆదివాసులను కులం పేరుతో దూషిస్తూ, అవమానపరుస్తూ చంపి వేస్తామని రాత్రి సమయంలో కాలనీకి వచ్చి బెదిరిస్తున్న కల్లెం భుమారెడ్డి, తిప్ప నారాయణ, డేవిడ్, సురేష్ అగర్వాల్, మల్లేష్ , మరో ప్రముఖ న్యాయవాదిలపై 302, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి ఆదివాసీలను రక్షిస్తూ ప్రభుత్వ భూములను కాపాడాలని డిమాండ్ చేసారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులైనా కల్లెం భూమ రెడ్డి, తిప్పనారాయణ, డేవిడ్, సురేష్ అగర్వాల్, మల్లేష్, మరో ప్రముఖ న్యాయవాదిలు కొమరం భీం కాలనీ చుట్టు పక్కల రాత్రి కార్లలోవచ్చి బహిరూమీకి వెలుతున్న స్త్రీ పురుషులకు ఆపి గోండ లంజలరా లంజ కొడుకులరా మీ సంగతి చూస్తాం ఈ పక్కన భూమి మాది ఇది కూడా మాదే రేపో మాపో ఇక్కడి నుంచి వెల్లి పోవాలి లేదంటే మీ సంగతి మీ నాయకుల సంగతి ఏదో ఒక రోజు చెప్పవలసి ఉంటుంది.



---

జంగుబాయి ఉత్సవాలకు

## ఏర్పాట్లు చేయండి



ఎస్సీ, ఎస్టీ కేసుల్లో సత్వర

## న్యాయం అందించాలి

■ బాధితులకు అండగా నిలవాలి..
■ కేసుల విచారణలో జాప్యం చేయొద్దు
■ చట్టం దుర్వినియోగం కాద్దు
■ మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్





ఆదివాసీలు పిల్లలను

## బాగా చదివించాలి

ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
ఆదివాసీ యువకుల కోసం త్వరలో
జాబ్ మేళా, అగ్ని వీర్ కోసం శిక్షణ
గిరిజన గ్రామాల్లో దుప్పట్ల పంపిణీ



# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

- నిబంధనలు కఠినతరం చేయాలి
- రోడ్డు ప్రమాదాల నిరవాణకు చర్యలు తీసుకోవాలి
- మరణాల రేటు తగ్గించాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి. సిపిఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్‌లతో కలిసి పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, ఆర్.టి.సి. విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ ఎత్తు గల బీమ్‌లు, తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారుల సంస్థ అధికారులు హైదరాబాదు-కరీంనగర్-చంద్రాపూర్ రహదారిపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలపై చర్యలు తీసుకోవాలని, టోల్‌గేట్ వద్ద నిలిపి వున్న వాహనాలను తక్షణమే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు అధికారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు సెల్లార్ స్థలాలు కేవలం పార్కింగ్ కోసం మాత్రమే ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని, నాళాలపై అనధికార నిర్మాణాలను వెంటనే తొలగించాలనీ, సంబంధిత భవన యజమానులకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు. జాతీయ రహదారి 363 పక్కన ఉన్న అక్రమ హోటళ్లు, వ్యాపార కార్యకలాపాలను వెంటనే తొలగించాలని, విద్యుత్ శాఖ అధికారులు రహదారుల మధ్య ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని, మిషన్ భాగీరథ పైప్‌లైన్లు రహదారి అంచుల్లో పాతే ముందు ఆర్అండ్‌బి శాఖ అనుమతి తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కేజ్ వీల్స్, ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపివేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. కూరగాయల వ్యాపారులు రోడ్లపై విక్రయాలు చేయకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాన్ని గుర్తించి ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. శ్రీరాంపూర్ బస్ స్టాండ్ వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు బస్ స్టాండ్ వెనుక భాగానికి మార్చాలని, బస్ స్టాండ్‌కు సంబంధించిన అటవీ అనుమతి ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. మందమర్రి వంతెన వద్ద కూరగాయల వ్యాపారులు ఆక్రమించిన ప్రదేశాలను క్లియర్ చేయాలని, హైవేలకు వెళ్లే రహదారులపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి మండల, గ్రామాల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో లైసెన్సులు రద్దు అయిన వివరాలు, పరిమితికి మించి లోడింగ్ చేసి తనిఖీలలో పట్టుబడిన వాహనాల వివరాలను ప్రతి వారం ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. రహదారులపై సంచరించే పశువులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గోశాలకు తరలించాలని తెలిపారు. జనవరి-2026 నెలలో రోడ్డు భద్రత ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, రహదారి నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. నూతన సంవత్సరం వస్తున్న సందర్భంలో వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలకు విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయంతో రైతులకు లాభం

**ఇంచార్జ్ వ్యవసాయ శాఖ అధికారి అంజిత్ కుమార్**

**జన్నారం, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** ప్రకృతి వ్యవసాయంతో రైతులకు అధిక లాభం కలుగుతుందని జన్నారం మండల ఇంచార్జ్ వ్యవసాయ శాఖ అధికారి అంజిత్ కుమార్ అన్నారు. జన్నారం మండల కేంద్రంలోని పోనకల్ రైతు వేదికలో న్యాచురల్ మిషన్ న్యాచురల్ ఫామింగ్‌పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడం వలన సాగు ఖర్చు తగ్గడం, భూమి సారాన్ని పెంచుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేసుకోవడం. భూమి సారవంతంగా ఎండిపోకుండా ఉండడం, పర్యావరణాన్ని కాపాడడం వలన రైతులు అధిక లాభాలు పొందుతారని అన్నారు. దీనికి సంబంధించి ధర్మారం, చింతలపల్లి, మరియు లింగయ్య పల్లె గ్రామాలకు సంబంధించిన 125 ఎకరాల భూమిని ఎంపిక చేసుకోవడం జరిగిందని, ఈ పథకంలో భాగస్వామ్యమైన రైతులకు రెండు సంవత్సరాల పాటు ప్రోత్సాహకాలు, ప్రకృతి సాగులో పాటించాల్సిన మెలకువలు, పద్ధతుల గురించి తెలపడం జరుగుతుందని అన్నారు. అలాగే ఆహార భద్రత పథకంలో భాగంగా 50% రాయితీపై వచ్చిన వేప నూనె మండలంలో అందుబాటులో ఉందని, కావాల్సిన రైతులు మీ క్లస్టర్ కు సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మల్యాల త్రిసంధ్య దివ్య, లవన్, అక్రమ్ అధిక సంఖ్యలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.






## హనుమాన్ చాలీసా పారాయణం

**దండేపల్లి, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** దండేపల్లిలో ప్రతి మంగళవారం చేపట్టిన హనుమాన్ చాలీసా పారాయణం 40వ వారానికి చేరింది. స్థానిక హనుమాన్ దేవాలయంలో దండేపల్లి గ్రామానికి చెందిన పలువురు భక్తులు ఉదయం 6 గంటల నుండి ఏడు గంటల వరకు ప్రతివారం పారాయణం చేస్తున్నారు. దీనివల్ల గ్రామాల్లో ఆధ్యాత్మిక భావన పెంపుదలకు కృషి చేస్తున్నారు. కార్యక్రమంలో హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తగిలి పత్తి దగ్ధం

**కుభీర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** మండల పరిధిలోని డోడర్నా నుంచి ట్రాక్టర్‌లో కుభీర్ మార్కెట్‌కు పత్తిని తీసుకొస్తుండగా.. మార్గమధ్యలో విద్యుత్ తీగలు తగిలి పత్తి దగ్ధమైంది. కుభీర్ గ్రామ సమీపంలోని గంగాధర్ పటేల్ పంట చేను వద్ద విద్యుత్ తీగలు తగలి ప్రమాదం జరిగిందని రైతు బాలు ఆవేదన వ్యక్తం చేశాడు. పత్తి దగ్ధం కావడంతో దాదాపు ఐదు నుంచి 6 క్వింటాళ్ల వరకు పత్తి పనికి రాకుండా పోయిందని వాపోయాడు.



## ఓట్లు వేయించలేదని
## వార్డు సభ్యులపై ప్రత్యర్థుల దాడి

**ఓటమి పాలైన ఓ సర్పంచ్ అభ్యర్థి భర్త ఘాతుకం**

**కలెక్టర్ వెంకటేష్ ధోత్రేకు ఫిర్యాదు చేసిన బాధితుడు**

**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**

**దహెగాం, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో విచిత్రమైన సంఘటన చోటు చేసుకుంది. సర్పంచ్ ఎన్నికల్లో తన ఓట్లు వేయించ లేదంటున్న కోపం ఓటమి పాలైన ఓ సర్పంచ్ అభ్యర్థి భర్త తన వర్గీయులతో వార్డు సభ్యుల పై దాడికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దహెగాం మండలంలోని బోర్ల గుంట గ్రామంలో 14న రెండో విడత గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలు నిర్వహించగా మాజీ సర్పంచ్ రత్నం సుధాకర్ భార్య సర్పంచ్‌గా ఓటమి పాలైంది. దీంతో



ఎన్నికల్లో తనకు ఓట్లు వేయించలేదన్న కోపం మాజీ సర్పంచ్ వర్గీయులు మరుసటి రోజు వార్డు సభ్యుడి ఇంటికి వెళ్లి మరి దాడికి పాల్పడ్డాడు. దీంతో వార్డు సభ్యుడు తీవ్రగాయాలు కాగా స్థానిక సీఐ తన వాహనంలో ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు బాధితుడు తెలిపారు. ఈ మేరకు నిన్న బాధితుడు జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రేకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. రత్నం సుధాకర్‌పై చర్యలు తీసుకోవాలని శంకర్ డిమాండ్ చేశారు.

## నేడు వేంపల్లి టింబర్
## డిపోలో కలప వేలం

**కాగజ్‌నగర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** కాగజ్‌నగర్ మండలంలోని వేంపల్లి టింబర్ డిపోలో నేడు ఉదయం 11.00 గంటలకు కలపను వేలం ద్వారా విక్రయించనునట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. కలప అమ్మకాన్ని జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ పర్యవేక్షణలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అటవీ శాఖ నిబంధనలకు అనుగుణంగా ఈ వేలం పూర్తి పారదర్శకతతో నిర్వహించబడుతుందని తెలిపారు. అర్హత కలిగిన కలప వ్యాపారులు, వినియోగదారులు వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు. అన్ని షరతులు, నిబంధనలు పాటించాలని అధికారులు సూచించారు. కలప రకాలు, పరిమాణం, వేలం విధానం, రిజిస్ట్రేషన్ వివరాల కోసం ఆసక్తి గలవారు వేంపల్లి టింబర్ డిపో కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.



## సోయాను వెంటనే కొనుగోలు చేయాలి : రైతు సంఘం అధ్యక్షుడు ఇట్టెడి మోహన్ రెడ్డి

**బోథ్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** సోయాపంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రైతు సంఘం అధ్యక్షుడు ఇట్టెడి మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం బోథ్ గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. రైతు సంఘం అధ్యక్షుడు ఇట్టేడి మోహన్ రెడ్డి మాట్లాడుతూ డా. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను పూర్తిస్థాయిలో అమలు చేయడం అత్యంత అవసరమని, రైతులకు కనీస మద్దతు ధర హక్కుగా అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సీజన్‌లో భారీగా నష్టం వాటిల్లిన సోయాబీన్ పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం బలోపేతం ద్వారానే రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని, ఇందుకు గాను బోథ్ మండల రైతులతో కలిసి పోరాడతామన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ ఉమేష్, అచ్యుతానంద రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



# సత్వర న్యాయ సేవలందించాలి




- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఽకేసులను పరిష్కరించాలి
- ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రేణిగుంట్ల ప్రవీణ్
- షెడ్యూల్ కులాలు, తెగల అభివృద్ధికి చర్యలు
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి సబ్-కలెక్టర్ మనోజ్, జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, షెడ్యూల్డ్ కులములు అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ లతో కలిసి పోలీస్, రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులు, నూతనంగా ఎన్నికైన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో అట్రాసిటీ కేసులు, పరిష్కారం, బాధితులకు న్యాయం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న ఎస్.సి., ఎస్.టి. సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీసు శాఖ పరిధిలోని అట్రాసిటీ కేసులు కార్యచరణ ప్రకారంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. అట్రాసిటీ కేసులలో తప్పుడు కేసులు నమోదు చేసిన వాటి వివరాలను స్పష్టంగా రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కేసులలో ఫిర్యాదుదారులు చేసిన ఫిర్యాదులో వివరాలు సక్రమంగా ఉన్నట్లయితే సమగ్ర విచారణ జరిపి చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత సమావేశంలో చర్చించిన ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించేందుకు పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదించగా కొంతమేర మంజూరు చేయడం జరిగిందని, సదరు పరిహారం మొత్తాన్ని బాధితులకు అందించడం జరిగిందని తెలిపారు. ప్రతి నెల నిర్వహించే పౌర హక్కుల దినోత్సవం నిర్వహణలో అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, పౌర హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గంజాయి, నిషేధిత మాదకద్రవ్యాల వినియోగంపై ప్రత్యేక నిఘా చేపట్టాలని, జిల్లాలో క్రయ విక్రయాలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు నిర్వహించాలని తెలిపారు. షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన సంక్షేమ వసతి గృహాలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఉపకార వేతనాల మంజూరుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, నాణ్యమైన విద్య బోధన అందించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దమ్మ నారాయణ, చిలుక రాజనర్సు, బెక్కం రాజారావు, దుర్గం ఎల్లయ్య, పెద్ది రాజన్న, జిల్లా పౌర సంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా మాధ్యమిక విద్యా శాఖ అధికారి అంజయ్య, పోలీసు శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దుల్లోనూ అక్రమ రవాణాను అరికట్టాలి

**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**






**నార్నూర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
మహారాష్ట్ర సరిహద్దు నుండి అక్రమ రవాణా జరగకుండా పూర్తిగా అడ్డుకట్ట వేయగలరని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం గాదిగూడ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ పరిశీలించడం జరిగింది. మొదటగా సిబ్బందిచే ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని స్వీకరించి, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఒక మొక్కను నాటడం జరిగింది. సిబ్బందిచే పరేడ్ నిర్వహించి పరేడ్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. పోలీసు ప్రతి ఒక్కరూ సక్రమమైన యూనిఫామ్ ధరించాలని, విధులలో నీతి నిజాయితీ, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. గ్రామాలను సందర్శిస్తూ విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. మహారాష్ట్ర సరిహద్దు గుండా రాయితీ బియ్యం, గుడుంబా, గంజాయి తరలకుండా చర్యలు చేపట్టాలని మండల పరిధిలో మాదకద్రవ్యాల నిర్మూలనకు వాటి వల్ల కలుగే అనార్థాలపై ప్రజలకు సవివరంగా తెలియజేసి చైతన్య పరచాలని తెలిపారు. స్టేషన్ రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలని, సిబ్బంది విధులపై పర్యవేక్షణ చేయాలని తెలిపారు. గ్రామాలను సందర్శిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా పర్యవేక్షించాలని, ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్‌ను పరిశీలించి బాధితుల సమస్యల పట్ల బాధ్యతయుతంగా వ్యవహరించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పి కాజల్ సింగ్, పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి ప్రణయ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయంతో లాభం

**దండేపల్లి, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ప్రకృతి వ్యవసాయంతో రైతులకు అధిక లాభం కలుగుతుందని దండేపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక అన్నారు. మంగళవారం వ్యవసాయ కార్యాలయంలో రైతులకు  అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడం వలన సాగు ఖర్చు తగ్గడం, భూమి సారాన్ని పెంచుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేసుకోవడం, భూమి సారవంతంగా ఎండిపోకుండా ఉండడం, పర్యావరణాన్ని కాపాడడం వలన రైతులు అధిక లాభాలు పొందుతారని అన్నారు. ఇట్టి పథకంలో దండేపల్లి గ్రామానికి సంబంధించిన 125 ఎకరాలు, రెండు సంవత్సరాల పాటు ఈ పథకంలో భాగమైన రైతులకు ప్రోత్సాహకాలు, ప్రకృతి సాగులో పాటించాల్సిన పద్ధతులు, మెళకువల గురించి తోడ్పాటు అందించటం జరుగుతుంది. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక, దండేపల్లి గ్రామ రైతులు, పాల్గొన్నారు.

## వాహనం అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు

**బెజ్జూర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
మండలంలోని సలగుపల్లి పెట్రోల్ బంక్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ అతివేగంతో వెళ్లిన వ్యక్తి అదుపు తప్పి కింద పడిపోయినట్లు స్థానికులు తెలుపుతున్నారు. గాయపడ్డ వ్యక్తి పంబపూర్ గ్రామస్థుడిగా గుర్తించారు. అతివేగంతో వెళ్లడంతోనే ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు.





# కలెక్టర్‌ను కలిసిన డిఎఫ్ఓ

**నిర్మల్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
మంగళవారం సాయంత్రం నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లాకు నూతనంగా బదిలీపై వచ్చిన జిల్లా అటవీ శాఖ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, పూల మొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాకు వచ్చిన డిఎఫ్ఓకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రమశిక్షణతో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం ఇరువురు సమావేశమై, జిల్లా అటవీ శాఖకు సంబంధించిన అంశాలను చర్చించారు.

# వేతనాలు చెల్లించని సొసైటీపై వెంటనే చర్యలు తీసుకోవాలి



**వాంకిడి, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
వాంకిడి మండలంలోని సీహెచ్సీ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డులు మరియు ఇతర ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ కలెక్టరేట్ ఏవో కిరణ్ కుమార్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరి చిరంజీవి మాట్లాడుతూ... వాంకిడి మండలంలోని సీహెచ్సీ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఉద్యోగులు గత మూడు సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటూ, ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు అంకితభావంతో సేవలు అందిస్తున్నారని తెలిపారు. గత ఐదు నెలలుగా  వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కుటుంబాలను పోషించలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. భీమ్ ఎస్సీ, ఎస్టీ సోషల్ వెల్ఫేర్ సొసైటీ కాంట్రాక్టర్లు పలుమార్లు అడిగినా రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప వేతనాలు చెల్లించడం లేదని విమర్శించారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల వేతనాలను చెల్లించాలని, ఇక నుంచి ప్రతి నెల 5వ తేదీలోపు బ్యాంక్ ద్వారా వేతనాలు జమ చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించి పూర్తి వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగులకు గుర్తింపు కార్డులు, జాతీయ సెలవులు మంజూరు చేయాలని కోరారు. ఈ డిమాండ్లు నెరవేర్చని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాంజీ, దినకర్, చంద్రశేఖర్, రాధిక, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పెంబి బ్లాకు అభివృద్ధిలో అధికారుల కృషి అభినందనీయం

## పెంబి ఆస్పిరేషన్ బ్లాక్‌ను సందర్శించిన నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ ప్రత్యేక అధికారి శిల్పా రావు







**కడెం, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ ప్రత్యేక అధికారి శిల్పా రావు, మంగళవారం పెంబి బ్లాకులోని పలు గ్రామాలను సందర్శించారు. పెంబి మండల కేంద్రంతో పాటు, నాగపూర్, మందపల్లి, కోసగుట్ట, శెట్పల్లి, జంగుగూడ గ్రామాలను సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి, విద్యార్థులతో మాట్లాడుతూ, వారి విద్యా బోధన, వారికి కల్పిస్తున్న భోజనం, మౌలిక సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చక్కగా చదువుకొని జీవితంలో మంచి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయిల్ పామ్ వ్యవసాయ క్షేత్రం, ఫార్మర్ ప్రొడక్ట్ ఆర్గనైజేషన్‌లు పరిశీలించారు. ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమం అమలుతో పెంబి బ్లాకు అన్ని రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించిందని తెలిపారు. పెంబి బ్లాకు అభివృద్ధిలో అధికారుల కృషి, ప్రజల భాగస్వామ్యం గొప్పదని కొనియాడారు. భవిష్యత్తులో పెంబి బ్లాకును మరింత అభివృద్ధి పరచాలని సూచించారు. మహిళా స్వయం సంఘాలతో ముఖాముఖి చర్చించి, మహిళా సంఘాల ద్వారా పొందిన లబ్ధి, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు, ప్రత్యేక అధికారిని శాలువాలతో సన్మానిం చి, పూల మొక్కలను అందించారు. ఈ పెంబిబ్లాకు సందర్శనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎస్టి సంక్షేమ అధికారి అంబాజీ, వివిధ శాఖల అధికారులు, ప్రత్యేక అధికారి వెంట ఉన్నారు.

## సీనియర్ నేషనల్స్ రాష్ట్ర జట్టు మేనేజర్‌గా సుధాకర్

**మంచిర్యాల, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**



ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో ఈ నెల 24 నుంచి 28 వరకు జరగనున్న సీనియర్ నేషనల్స్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొంటున్న తెలంగాణ రాష్ట్ర జట్టు మేనేజర్‌గా స్టార్ మంచిర్యాల జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పుల్లూరి సుధాకర్‌ను బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జనరల్ సెక్రెటరీ పుల్లెల గోపీచంద్ నియమించారు. రాష్ట్ర బ్యాడ్మింటన్ జట్టు క్రీడాకారులు సింగిల్స్, డబుల్స్, మిక్స్డ డబుల్ విభాగాలలో పాల్గొననున్నారు. రాష్ట్ర జట్టు మేనేజర్‌గా ఎంపిక చేసిన పుల్లెల గోపీచంద్‌కు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్ రావు, ఈవెంట్స్ అండ్ ప్రోటోకాల్ జాయింట్ సెక్రెటరీ యువిఎన్ బాబు, ట్రెజరర్ వంశీలకు సుధాకర్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్స్ బ్యాడ్మింటన్ రాష్ట్ర జట్టు మేనేజర్‌గా ఎంపికైన పుల్లూరి సుధాకర్‌ను స్టార్ మంచిర్యాల జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు గాజుల ముఖేష్ గౌడ్, ఉపాధ్యక్షులు భాస్కర్ వాసు, బండ మీనా రెడ్డి, ట్రెజరర్ సత్యపాల్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ రమేష్ రెడ్డి, సభ్యులు లక్ష్మీనారాయణ, హర్ష అభినందించారు. సుధాకర్ ఇంతకు ముందు అండర్ 15, అండర్ 17, అండర్ 19, సీనియర్స్ రాష్ట్ర జట్లకు మేనేజర్‌గా వ్యవహరించారు.

## ప్రజాప్రతినిధులను సన్మానించిన ఎమ్మెల్యే



**ఆసిఫాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

రెబ్బెన మండలం తక్కలపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచ్ దడ్డి సగుణ, ఉపసర్పంచ్ పుప్పాల శంకరయ్యతో పాటు వార్డ్ సభ్యులు గురువారం ఎమ్మెల్యే కోవ లక్ష్మి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన ప్రజాప్రతినిధులను శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంఘం శ్రీనివాస్, దాసరి మల్లయ్య, సురేష్, పెద్దింటి హరీష్, మహేందర్, మేడి బాపు,పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటి స్థలాల కోసం పాత్రికేయుల దీక్ష



**నిర్మల్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలో అర్హులైన పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ నిర్మల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్మల్ ప్రెస్‌క్లబ్ సభ్యులు రెండు గంటల వరకు దీక్షలో పాల్గొన్నారు. ఏళ్ల తరబడి పని చేస్తున్న పాత్రికేయులకు ప్రభుత్వం పాలకులు ఇండ్ల స్థలాలను వెంటనే కేటాయించాలని ఎన్నోసార్లుగా వినతిపత్రం ఇచ్చినప్పటికీ న్యాయం జరగకపోవడంతో ఆందోళన ప్రారంభించడం జరిగిందని అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రసం శ్రీధర్, భూస లక్ష్మీనారాయణ తెలిపారు. మొదటి రోజు ధర్నాలు 100 మంది పాత్రికేయులు పాల్గొనగా ప్రజా సంఘాల నాయకులు ఉద్యోగ సంఘాల నాయకులు మద్దతు పలికి సంఘీభావం తెలిపారు



## గ్రామాభివృద్ధికి కృషి

**ఖానాపూర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆ గ్రామ నూతన సర్పంచ్ ధానికేని లక్ష్మీ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఎన్నికల్లో గ్రామస్థులకు ఇచ్చిన హామీ మేరకు లో వోల్టేజీ సమస్య పరిష్కారానికి నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయించారు. దీంతో గ్రామంలో లో వోల్టేజి సమస్య పూర్తిగా తీరిపోతుందన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ను గ్రామస్తులు అభినందించారు.

## వీబి- జీరామ్ జీ పేరు మార్చాలని సీపీఐ ఆందోళన

**బెల్లంపల్లి, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పేరు మార్చడాన్ని వ్యతిరేకిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన చేశారు. తొలుత పాత జీఎం ఆఫీస్ క్రాస్ రోడ్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి సీపీఐ నాయకులు పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడే ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకానికి ఉన్న మహాత్మా గాంధీ పేరును రద్దు చేసి, వీబీ- జీ రామ్ జీ పేరును పెట్టడాన్ని వ్యతిరేకించారు. నరేంద్ర మోడీ గ్రామీణ ఉపాధి పథకాన్ని దెబ్బతీసే కుట్రలో భాగంగానే ఈ చర్యకు పాల్పడిందని ఆందోళనకారులు విమర్శించారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకానికి మహాత్మా గాంధీ పేరునే తిరిగి పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా వ్యతిరేక, మతోన్మాద పాలనపై నిప్పులు చెరిగారు. కార్యక్రమంలో సీపీఐ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి మల్లేష్, పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, మండల కార్యదర్శి బీ. లక్ష్మీనారాయణ, సీపీఐ నాయకులు బాపు, రత్నం రాజం, డీఆర్ శ్రీధర్, బియ్యాల ఉపేందర్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి దినోత్సవాన్ని నిర్వీర్యం చేసే కుట్ర

## శ్రీరాంపూర్ ఓసిపిలో ఏఐటీయూసీ నిరసన సింగరేణి డే వేడుకలను గౌరవప్రదంగా నిర్వహించాలని డిమాండ్

**మంచిర్యాల, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**



సింగరేణి వ్యాప్తంగా సింగరేణి డే వేడుకలను పెద్ద ఎత్తున అట్టహాసంగా నిర్వహించకుండా తూతూ మంత్రంగా నిర్వహించాలనే యాజమాన్య నిర్ణయానికి వ్యతిరేకంగా గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఓసిపిలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. యాజమాన్యం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెంటనే పునఃసమీక్షించి, సింగరేణి డే వేడుకలను గౌరవప్రదంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. వేల కోట్లు లాభాలు తెచ్చి పెడుతున్న సింగరేణి కార్మికులు, ఉద్యోగులు ఎంతో అట్టహాసంగా ఆవిర్భావ వేడుకలు జరుపుకునేందుకు సిద్ధమైతే సింగరేణి యాజమాన్యం అరకొర నిధులు కేటాయించి వారి ఆనందాన్ని నీరుగార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీ సైదా, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, జీఎం కమిటీ సభ్యులు బద్రి బుచ్చయ్య, నాగభూషణం, పిట్ సెక్రటరీ మోతె లచ్చన్న, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ నల్లపు సత్తయ్య, ఇత్తినేని శంకర్, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు కటకం లక్ష్మణ్, శంకరయ్య, శ్రీనివాస్, మైనింగ్ స్టాఫ్ నాయకులు రాజేశ్వరరావు, మల్లెత్తుల శ్రీనివాస్, రాజమౌళి, ఎస్‌ఆర్‌పీఓసిపి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై నిరసన వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు అత్యుత్తమ బోధన అందించాలి

## నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**నిర్మల్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు అత్యుత్తమ విద్యా బోధన అందించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాఠశాల విద్యపై అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు అందిస్తున్న విద్య, కల్పిస్తున్న సౌకర్యాలపై అన్ని వివరాలను మండలాల వారీగా ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయుల కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు మంచి విద్యతో పాటు, నాణ్యమైన భోజనం, మౌలిక సదుపాయాలను కల్పించాలని పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నాయని, ప్రతిరోజు విద్యార్థులు, ఉపాధ్యాయుల వంద శాతం హాజరు ఉండాలని అన్నారు. తరచూ బడికి రాని పిల్లల ఇండ్లకు వెళ్లి, వారి పోషకులతో మాట్లాడి తరగతులకు హాజరయ్యేలా చూడాలని చెప్పారు. ఎప్పటికప్పుడు పోషకులతో సమావేశం నిర్వహిస్తూ, వారి పిల్లల ప్రతిభకు సంబంధించి వివరాలను వారితో పంచుకొని, చదువులో వెనకబడిన పిల్లలు మెరుగయ్యేలా చూడాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు పకడ్బందీగా నిర్వహిస్తూ, ఉత్తమ ఫలితాలు సాధించేలా సన్నద్ధం చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు అన్ని పరీక్షలను నిర్వహిస్తూ వారి పరీక్షల సన్నద్ధతను సమీక్షిస్తూ, చదువులో వెనకబడిన పిల్లల కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని వివరించారు. విద్యార్థుల ఫలితాలు, హాజరు శాతం తమకు అందజేస్తూ ఉండాలని చెప్పారు. అన్ని పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల్లో పరీక్షలపై భయం, ఒత్తిడి దూరం చేస్తూ వారిని ప్రశాంతంగా పరీక్షలకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఈఓ భోజన్న, విద్యాశాఖ అధికారులు, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# "మీ డబ్బు - మీ హక్కు" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే




**ఆసిఫాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** ప్రజలు "మీ డబ్బు-మీ హక్కు" కార్యక్రమాన్ని చదివిని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో బ్యాంకర్లు, ఖాతాదారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "మీ డబ్బు - మీ హక్కు" అని, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 10 సంవత్సరాల కంటే పైగా బ్యాంకులలో ఖాతాలు కలిగి ఉండి నేటి వరకు డబ్బు క్లెయిమ్ చేసుకోని వారి కొరకు ఈ నెల 1వ తేదీ నుండి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 65 వేల ఖాతాలు ఇలాంటివి ఉన్నాయని, ఈ ఖాతాలలో 15 కోట్ల 76 లక్షల రూపాయలు జమ కలిగి ఉన్నాయని తెలిపారు. ఈ నెల 12వ తేదీ వరకు 254 ఖాతాల వారు 1 కోటి 34 లక్షల రూపాయలు క్లెయిమ్ చేసుకున్నారని, జిల్లాలోని ప్రజలందరికీ తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. గ్రామాలలో సర్పంచులను సమన్వ యం చేసుకోవాలని, బ్యాంకులు గ్రామాల వారీగా క్లెయిమ్ చేసుకోని వారి వివరాలతో జాబితా తయారుచేసి అందించాలని తెలిపారు. అధికారులు, మెప్మా, సెర్ప్, స్వయం సహాయక సంఘాలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని తెలిపారు. క్లెయిమ్ చేసుకున్న వారికి ప్రొసీడింగ్స్ అందజేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాలసూచికలను ఆవిష్కరించారు.



## 50% సీలింగ్ రిజర్వేషన్లు ఎత్తివేయాలని

# అంబేద్కర్ విగ్రహానికి వినతి


**మంచిర్యాల, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** కేంద్ర ప్రభుత్వం 50% సీలింగ్ రిజర్వేషన్లు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా మేము ఎంతో, మాకంత వాటాకై ఉద్యమాలు చేస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు 50% రిజర్వేషన్ల దాటవద్దని తీర్పును బూచిగా చూపిస్తుందన్నారు. రాజ్యాంగంలో ఎక్కడ 50% రిజర్వేషన్లు దాటరాదని ఎక్కడ లేదనీ, సుప్రీంకోర్టు జడ్జీలు నలుగురు కలిసి తీసుకున్న నిర?యం మాత్రమే అగ్రకులాలకు 10% రిజర్వేషన్లతో 50% సీలింగ్ దాటిందనీ, దానికి ఏ సీలింగ్ అడ్డురాదని, రాజ్యాంగ సవరణ ద్వారా 10% రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ చేసి విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలలో చట్టసభలలో బీసీలకు 50% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజ్జల్లి వెంకటయ్య, శాఖపూడి భీమ్ సేన్, చంద్రగిరి చంద్రమౌళి, అంకం సతీష్, రామగిరి రాజన్న చారి, ధర్మాజీ మల్లేష్, చెలిమెల అంజయ్య, వేముల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బోథ్‌లో హిందూ సంఘాల నిరసన

**బోథ్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ మంగళవారం బోథ్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేసి, బంగ్లాదేశ్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో హిందువులపై అత్యంత పాశవికంగా దాడి చేస్తూ మారణ హోమం కొనసాగించడం చాలా బాధాకరం అన్నారు. ప్రతి చిన్న విషయానికి రాద్ధాంతం చేసే మేధావులందరూ ఎక్కడికి వెళ్లారని ఈ మారణకాండపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కనీసం దాడులను ఖండిస్తూ ఒక ప్రకటన కూడా చేయకపోవడం దురద ృష్టకరమన్నారు. ఓట్ల కోసం రాజకీయాలు కాకుండా హిందువుల ప్రాణాలు రక్షించడానికి బంగ్లాదేశ్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, వెంటనే హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.



# రైతు లేనిదే మానవ మనుగడ లేదు



**ఆదిలాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** రైతులే దేశానికి వెన్నెముక, వారు లేనిదే మానవ మనుగడ లేదని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. మంగళవారం జాతీయ రైతు దినోత్సవాన్ని అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆదిలాబాద్లోని కిసాన్ చౌక్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె అన్నదాత విగ్రహం వద్ద పూజలు నిర్వహించి పూలమాలలు వేశారు. ఇటీవల అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దేశం కోసం రైతులు, ఆర్మీ జవాన్ల సేవలను కొనియాడారు. రైతు సంఘం నాయకులు బండి దత్తాత్రి, దర్శనాల మల్లేష్, పోషట్టి పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

**జన్నారం, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** జన్నారం మండలం కవ్వాల్ టైగర్ రిజర్వ్ అటవీ డివిజన్ పరిధిలోని ఇంధన్ పల్లి రేంజ్ అడవులలో నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను మంగళవారం మధ్యాహ్నం తమ సిబ్బందితో కలిసి పట్టుకున్నట్లు ఎస్ఆర్ లక్ష్మీనారాయణ తెలిపారు. పట్టుకున్న ట్రాక్టర్లను ఇందన్పల్లి రేంజ్ కార్యాలయానికి తరలించామన్నారు. కవ్వాల్ అడవులలో నుంచి అక్రమంగా ఇసుక తరలించిన, మట్టి తరలించిన అటవీ హక్కుల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



# జిల్లాలో వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో దాగి ఉన్న పర్యాటక అందాలను ఫొటోలు, వీడియోల రూపంలో పరిచయం చేసిన వారికి పర్యాటకశాఖ ఆధ్వర్యంలో భారీ నగదు బహుమతులు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో కల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా యువజన క్రీడా సేవల అధికారి హనుమంతరెడ్డి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి కార్యక్రమం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం '100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ' పోటీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణలో ఇప్పటివరకు ప్రాచుర్యం పొందని పర్యాటక ప్రాంతాలను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ పోటీ నిర్వహించబడుతుందని, ప్రజలకు తెలియని జలపాతాలు, పురాతన దేవాలయాలు, ట్రెక్కింగ్ పాయింట్లు వంటి 100 కొత్త గమ్యస్థానాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ప్రకృతి, వన్యప్రాణులు, కళా – సంస్కృతి, వారసత్వం, జలాశయాలు, వంటకాలు, గ్రామీణ జీవనం, రిసార్ట్స్, ఆధ్యాత్మిక ప్రాంతాలు, సాహస పర్యటనలు వంటి అంశాలపై ఫోటోలు, వీడియోలు పంపవచ్చని తెలిపారు. ఎంచుకున్న ప్రదేశానికి సంబంధించి 3 మంచి ఫొటోలు, గరిష్టంగా 50 సెకన్ల నిడివి గల వీడియో, ఆ ప్రదేశానికి రవాణా, బస, బడ్జెట్ వివరాలతో కూడిన 100 పదాల సమాచారాన్ని పోస్టర్ లో పేర్కొన్న గూగుల్ ఫామ్ / సోషల్ మీడియా ఎకౌంట్లకు ట్యాగ్ చేయవచ్చని తెలిపారు. ఉత్తమ ఎంట్రీలకు మొదటి బహుమతిగా 50 వేల రూపాయలు, ద్వితీయ బహుమతిగా 30 వేల రూపాయలు, తృతీయ బహుమతిగా 20వేల రూపాయలు అందించడం జరుగుతుందని, 10 మందికి హరిత హెూటల్స్ లో 2 రోజులు/ 1 రాత్రి ఉచిత వసతి కన్సోలేషన్ బహుమతులుగా అందజేస్తారని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు జనవరి 5వ తేదీ లోగా ఎంట్రీలు పంపించాలని, విజేతలను సంక్రాంతి కైట్ ఫెస్టివల్ సందర్భంగా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పోస్టర్ల ఆవిష్కరణ

**జన్నారం, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఈ నెల 28, 29 వ తేదీలలో జనగామ జిల్లాలో జరుగనున్న విద్యా సదస్సుకు సంబంధించిన పోస్టర్లను మంగళవారం మండల విద్యాశాఖాధికారి విజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జిల్లపెల్లి బాపు మాట్లాడుతూ ఈ నెల 28, 29న జనగామ జిల్లాలో జరగనున్న సదస్సులో పాఠశాల విద్యా సంచాలకులు డాక్టర్ నవీన్ నికోలస్, ప్రొ. నాగేశ్వర్, కేంద్ర ఆర్టీఐ మాజీ కమీషనర్ మాడభూషి శ్రీధరాచార్యులు, మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, మరియు రాష్ట్ర శాఖ బాధ్యులు ముఖ్య వక్తలుగా పాల్గొని సందేశం ఇవ్వనున్నారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు సాత్పాడి నర్సయ్య, సభ్యులు పార్వతి చిలకయ్య, రామస్వామి, శ్రీనివాస్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలకు నట్టల నివారణ మందు పంపిణీ

**ముథోల్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
బాసర మండలం టాక్లి గ్రామంలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందును స్థానిక సర్పంచ్ వేశారు. రైతులు తమ పశువులకు తప్పనిసరిగా ఈ మందును వేయించాలని ఆయన సూచించారు. పశువుల్లో నట్టల వల్ల శారీరక బలహీనత, ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉంటాయని, అనారోగ్యాలకు నట్టలే కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి వి. రాజేష్, విడిసి సభ్యులు పాల్గొన్నారు.



# నట్టల నివారణతో జీవాల్లో ఎదుగుదల

## బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఆయా గ్రామాల్లో నిర్వహించే ఉచిత పశువైద్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మేకలు, మంగళవారం నేరడిగొండ మండలంలోని రాజురా గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన గొర్రెలలో ఉచిత సామూహిక నట్టల నివారణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ నేటి నుంచి జనవరి 2వ తేదీ వరకు నేరడిగొండ మండలంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అధికారులు, మండల



నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ విద్యా సంస్థలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పోషక విలువలు కలిగిన మెనూ అమలు చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యాలయంలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం మండలంలోని దేవాపూర్ లో గల ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి రిజిస్టర్లు, తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని, గుత్తేదారుల సమన్వయంతో త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలి

**మంచిర్యాల, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో రోడ్డు భద్రతా నిబంధనలను పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా రవాణా అధికారి సిహెచ్.రంజిత్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనదారులకు సరైన ధ్రువపత్రాలు లేకున్నా, నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపిన, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 2025–2026 ఆర్థిక సంవత్సరంలో ఈ కార్యాలయానికి నిర్దేశించిన 69.63 కోట్ల రూపాయల ఆదాయ లక్ష్యానికి గాను ఇప్పటి వరకు 55.48 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 48 ఓవర్ లోడింగ్ కేసులు నమోదు చేయడం జరిగిందని, 77 డ్రైవింగ్ లైసెన్స్‌లు సస్పెండ్ చేయడం జరిగిందని, వసూలు చేయబడిన పన్ను, జరిమానాతో కలిపి మొత్తం 27.92 కోట్ల రూపాయలు కాంపౌండింగ్ రుసుము వసూలు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర రవాణా శాఖ ఉత్తర్వుల ప్రకారం ఒకే వాహనం ఒక సంవత్సరం లోపు 2వ సారి, అంతకంటే ఎక్కు వసార్లు ఓవర్‌లోడ్ చేయబడినట్లు గుర్తించినట్లయితే, కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రిజిస్ట్రేషన్ అథారిటీ చట్టం ప్రకారం 6 నెలల పాటు వాహనం అనుమతిని సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. సస్పెన్షన్ సమయంలో ఏదైనా సస్పెండ్ చేయబడిన వాహనం తిరుగుతున్నట్లు గుర్తించినట్లయితే, వాహనాన్ని స్వాధీనం చేయడం జరుగుతుందని, వాహన యజమానులు, డ్రైవర్లు మోటారు వాహన నియమాలనుఖచ్చితంగా పాటించాలని, ఓవర్‌లోడింగ్‌ను నివారించాలని, సురక్షితమైన ప్రయాణానికి, రవాణాకు సహకరించాలని తెలిపారు.

# ప్రభుత్వ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలి

**జైపూర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
జైపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలని మంగళవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందరరేగా పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు సికిందర్ మాట్లాడుతూ.. కళాశాల చుట్టూ ప్రహరీ గోడ లేనందున విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. క్రీడా స్థలం ఉన్నా ఆడుకునేందుకు వీలుగా లేదన్నారు.

# పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి

**తాండూర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ఈ క్రమంలో కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని తాండూర్ మండలం రేపల్లెవాడలో గల మహేశ్వరి కాటన్ జిన్నింగ్ మిల్లును సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సిసిఐ ద్వారా రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర చెల్లిస్తుందని తెలిపారు. ఈసారి రైతుల సౌకర్యార్థం కపాస్ కిసాన్ యాప్ ద్వారా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారీలను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిసిఐ కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ సంవత్సరం క్వింటాల్ పత్తికి 8 వేల 110 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. అధిక దిగుబడి సాధించిన రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ఆన్‌లైన్‌లో వివరాలు



నమోదు చేసి ధ్రువీకరించుకోవాల ని, పంట ఉత్పత్తి ఆధారంగా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకుని నిర్ణీత సమయానికి కొనుగోలు కేంద్రాలకు నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని తీసుకువచ్చే విధంగా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.

# బెల్లంపల్లి ప్రభుత్వ కో-ఎడ్యుకేషన్ కాలేజీకి రాష్ట్ర ఉత్తమ అవార్డు

**బెల్లంపల్లి, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి ప్రభుత్వ కో-ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలకు రాష్ట్ర స్థాయి ఉత్తమ విద్యాసంస్థగా అవార్డు లభించింది. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన మల్లారెడ్డి విశ్వవిద్యాపీట్ సమర్పించిన హైబిజ్ టివి ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 సంవత్సరానికి గాను ఈ అవార్డుకు బెల్లంపల్లి కళాశాల ఎంపికైంది. బెల్లంపల్లి ప్రభుత్వ కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అవునూరి అంజయ్య కళాశాల తరపున ఈ అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు కృష్ణవేణి, తిరుమల దేవి, చంద్రయ్య పాల్గొన్నారు. బెల్లంపల్లి ప్రభుత్వ కో-ఎడ్యుకేషన్ కళాశాలకు ఉత్తమ రాష్ట్రస్థాయి అవార్డు రావడం పట్ల ప్రిన్సిపల్ అంజయ్య హర్షం వ్యక్తం చేశారు. విద్యా సామర్థ్యాల పెంపు, ఉత్తమ ఫలితాలు, కళాశాల క్యాంపస్ నిర్వహణ, సిబ్బంది పనితీరు వల్లనే కళాశాలకు ఉత్తమ అవార్డు వచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో ఉమ్మడి జిల్లా తరపున, ఉత్తమ విద్యా సంస్థగా అవార్డును పొందినందుకుగాను, కళాశాల ప్రిన్సిపల్ అంజయ్యను, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే. అంజయ్య, ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ శ్రీకృష్ణ ఆదిత్య అభినందించారు. ఈ అవార్డు పొందడం పట్ల విద్యాసేవలో, సమాజం పట్ల తమ బాధ్యత మరింత పెరిగినట్టు అయిందని కళాశాల ప్రిన్సిపల్ అంజయ్య అన్నారు. ఉత్తమ రాష్ట్ర అవార్డు రావడానికి కళాశాల లెక్చరర్లు, సిబ్బంది సమిష్టి కృషి అని ప్రిన్సిపల్ అంజయ్య వారిని అభినందించారు.





## పాఠశాలలను పరిశీలించిన నీతి అయోగ్ ప్రత్యేక అధికారి

**ఖానాపూర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**


జిల్లాలోని యాస్పిరేషనల్ బ్లాక్ అయిన పెంబి మండలంలోని నాగపూర్ ప్రాథమిక పాఠశాల, పెంబి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని నీతి అయోగ్ ప్రత్యేక అధికారిని శ్రీమతి శిల్పారావు, జిల్లా విద్యా శాఖ అధికారి భోజన్నతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె కేజీబీవీ లోని చదువుతున్న బాలికలకు కల్పిస్తున్న సదుపాయాలు మరియు వారి యొక్క విద్యా ప్రగతిని స్వయంగా పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి, వారి సమాధానాల ద్వారా సమాచారం తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యాస్పిరేషనల్ బ్లాక్ అయిన పెంబి మండలంలోని అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

దేశసేవ కోసం యువత ముందుండాలి

## ఉద్యోగం సాధించిన యువకునికి సన్మానం

**జన్నారం, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

యువత దేశ సేవ కోసం ముందుకు రావాలని జన్నారం మండలం తపాలాపూర్ సర్పంచ్ మురిమడుగుల కవిత అన్నారు. ఇండియన్ ఎయిరోఫోర్స్లో ఉద్యోగం సాధించిన గుండ సాయి తేజను మంగళవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో సన్మానించారు. దేశ సేవ చేసేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ యువకులు సత్యనారాయణ రాజన్న మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# శిశు మందిర్‌లో రైతు దినోత్సవం

**నిర్మల్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

స్థానిక పాఠశాల అయినా శ్రీ సరస్వతి శిశు మందిర్ బుధవార పేట్ పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వ్యవసాయ పనుల వేషధారణ పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నుముక అని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్నాన్ని వృధా చేయకూడదని అలా వృధా చేసినట్లయితే భవిష్యత్తులో ధాన్యాల కొరత ఏర్పడుతుందని తెలియజేశారు. రైతులు పడే కష్టాలు పంటలు పండించే విధానాలను గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## '100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ'

# పేరుతో వినూత్న పోటీలు

**నిర్మల్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా యువజన, క్రీడల మరియు టూరిజం శాఖ ఆధ్వర్యంలో, జిల్లా టూరిజం అధికారి శ్రీకాంత్ రెడ్డి సమన్వయంతో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఇతర జిల్లా ఉన్నతాధికారుల చేతుల మీదుగా "100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ" కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అద్భుతమైన కానీ ప్రజలకు పెద్దగా తెలియని పర్యాటక ప్రాంతాలను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. రాష్ట్ర ప్రజలకు అంకితంగా నిర్వహిస్తున్న ఈ వినూత్న కార్యక్రమంలో పాల్గొనాలని యువతను ఆయన ఆహ్వానించారు. జిల్లాలోని ఆసక్తి గల యువతి, యువకులు, ఆడియో, వీడియో ఫోటోగ్రాఫర్లు, కవులు, రచయితలు నిర్మల్ జిల్లాలో ఉన్న కానీ పెద్దగా గుర్తింపు పొందని పర్యాటక ప్రాంతాలపై ఫోటోలు, వీడియోలు, వివరాలను సిద్ధం చేసి 100 పదాలకు మించకుండా గూగుల్ ఫామ్ లేదా సోషల్ మీడియా ద్వారా రాష్ట్ర టూరిజం శాఖ అకౌంట్‌ను ట్యాగ్ చేస్తూ పంపవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు www.tourism.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చన్నారు. ప్రజలకు పెద్దగా తెలియని జలపాతాలు, పురాతన దేవాలయాలు,



ట్రెక్కింగ్ పాయింట్లు వంటి 100 కొత్త పర్యాటక గమ్యస్థానాలను గుర్తించి, వాటి వివరాలతో ఒక కాఫీ టేబుల్ బుక్ రూపొందించడమే ఈ పోటీ లక్ష్యమని పేర్కొన్నారు. ఎంట్రీలో భాగంగా ఎంచుకున్న ప్రదేశానికి సంబంధించిన మూడు ఉత్తమ ఫోటోలు, 60 సెంకడ్ల నిడివి గల వీడియో, ఆ ప్రాంతానికి సంబంధించిన రవాణా, బస, బడ్జెట్ వివరాలు తప్పనిసరిగా జతచేయాల్సి ఉంటుందని తెలిపారు. ఉత్తమ ఎంట్రీలకు మొదటి బహుమతి: రూ.50,000, రెండవ బహుమతి: రూ.30,000, మూడవ బహుమతి: రూ.20,000, కన్సోలేషన్ బహుమతులు హరిత హోటల్‌లో ఉచిత బస అందజేస్తామని రాష్ట్ర టూరిజం సంచాలకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు జనవరి 5, 2026లోపు తమ ఎంట్రీలను పంపవలసి ఉంటుందని, ఈ సంవత్సరం సంక్రాంతి సందర్భంగా విజేతలను ప్రకటిస్తామని తెలిపారు.



## ఆదివాసీలు పిల్లలను బాగా చదివించాలి

### ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**నార్నూర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

మారుమూల ఆదివాసి గిరిజన గ్రామ ప్రజలకు పోలీసులకు మధ్య సత్సంబంధాలు మెరుగుపరచాలని, చలి కాలం దృష్ట్యా ఆదివారం గాదిగూడ మండలం, నార్నూరు మండలంలోని శివనార, చింతగూడ, షెడ్వాయి, గణపతి గూడా, ముక్తాపూర్ గ్రామాల నందు 8 గ్రామ ప్రజలకు వేరువేరుగా ఏర్పాటుచేసిన ఉచిత దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పాల్గొనడం జరిగింది. మొదటగా జిల్లా ఎస్పీ, ఉట్నూర్ అదనపు ఎస్పి కాజల్ సింగ్‌లకు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అధికారులను గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. తదుపరి 6 గ్రామాలలో ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమాలలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సాంప్రదాయాన్ని కాపాడుకుంటూ ఆదివాసి ప్రజలు చదువుపై ప్రాధాన్యత కేటాయించాలని, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలను సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువతకై ప్రత్యేకంగా జాబ్ మేళాను త్వరలోనే నిర్వహించడం జరుగుతుందని అగ్నివీర్ కై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఎలాంటి వైద్య సేవలకైనా ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులను సంప్రదించాలి అన్నారు. త్వరలో ఈ ఆదివాసి గూడాలలో మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి వైద్య సేవలను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. యువత ముఖ్యంగా మాదకద్రవ్యాల వ్యసనాల బారిన పడకుండా, గంజాయి లాంటి వాటికి దూరంగా ఉండాలని, చదువుపై దృష్టి సారించి తమ కుటుంబాల అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. మూడు గ్రామాలలో వేరువేరుగా ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణి కార్యక్రమంలో దాదాపు 8 గ్రామాల ప్రజలు పాల్గొనగా, వారికి 800 దుప్పట్లను అందించడం జరిగిందని తెలిపారు. ఆదివాసిలు అన్ని రకాలుగా అభివృద్ధి చెంది, ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. చలికాలం జిల్లా లో తీవ్ర రూపం దాల్చడంతో గిరిజనులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్, గాదిగూడ ఎస్ఐ ప్రణయ్ కుమార్, గ్రామ సర్పంచులు, ఆదివాసి నాయకులు, ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దేశ సేవలో యువత ముందుకు రావడం అభినందనీయం

**ఆదిలాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులకు అందుబాటులో శిక్షణను అందిస్తూ ఉద్యోగాలు పొందేలా తయారు చేయడం అభినందనీయమని మున్సిపల్ మాజీ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. విజిఎస్ డిఫెన్స్ అకాడమీ నుండి శిక్షణ పొంది ఎయిర్ ఫోర్స్ లో ఉద్యోగాలు సాధించిన శ్రీయ, వినయ్, మన్మత్ లు మంగళవారం మాజీ చైర్మన్ ను శాంతినగర్ లోని తన నివాసంలో కలిశారు. ఈ సందరరేగా మాజీ చైర్మన్ వారిని సాదరంగా ఆహ్వానించి, శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ మేరకు జోగు ప్రేమేందర్ మాట్లాడుతూ వి.జి.ఎస్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతూ పలువురు యువకులు అగ్ని, వాయు, ఎయిర్ ఫోర్స్ ఉద్యోగాలు పొందడం అభినందనీయమని అన్నారు. చిన్న వయసు లోనే విద్యార్థులు ఉన్నత స్థాయి ఉద్యోగాలు అందుకునేలా శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ అకాడమీ నుండి ఇది వరకు 12 మంది విద్యార్థిని విద్యార్థులు ఆర్మీ నేవీ ఉద్యోగాలు పొందడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకులు రాజేష్, కుమ్రా రాజు, కొమ్ము కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# X లో ప్రభాస్ ఎంట్రీ

ఈ క్రిస్మస్‌కు విడుదలకు సిద్ధమవుతున్న 'చాంపియన్' సినిమా కోసం చిత్ర బృందం కొత్త తరహా ప్రమోషన్‌ను ప్రారంభించింది. సాధారణ ఇంటర్వ్యూలు, పోస్టర్లకు పరిమితం కాకుండా సోషల్ మీడియాలో ప్రత్యేకమైన క్యాంపెయిన్‌ను ప్లాన్ చేసింది. ఇది పీరియడ్ వార్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కింది. ఈ సినిమాలో రోషన్ మేకా, అనశ్వర రాజన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ ప్రమోషన్‌లో భాగంగా సెలబ్రిటీలను తమ జీవితంలో ఉన్న ఒక "చాంపియన్ మూమెంట్" గురించి చెప్పాలని కోరుతున్నారు. ఆ తర్వాత మరో స్టార్‌ను ట్యాగ్ చేసి ఈ ట్రెండ్‌ను కొనసాగించేలా చేస్తున్నారు. ఈ క్యాంపెయిన్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ Xలో మొదలై, ఒక్కొక్కరిగా ముందుకు సాగుతూ మంచి స్పందన తెచ్చుకుంటోంది.ఇప్పుడు ఈ చైన్ ప్రభాస్ వరకు చేరడంతో హడావిడి మరింత పెరిగింది. ఇప్పటివరకు ప్రభాస్ Xలో ఖాతా తెరవకపోవడం తెలిసిందే. అంత పెద్ద ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్నప్పటికీ ఆయన ఈ ప్లాట్‌ఫామ్‌కు దూరంగానే ఉన్నారు. అలాంటి ప్రభాస్ పేరు ఈ క్యాంపెయిన్‌లో రావడంతో, ఆయన త్వరలో Xలో అడుగు పెట్టబోతున్నారా అనే చర్చ మొదలైంది. ఈ రోజు ప్రభాస్ తన తొలి పోస్ట్ చేయవచ్చని అభిమానుల్లో ఊహాగానాలు పెరుగుతున్నాయి. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక సమాచారం లేదు. అయినా సరే, కేవలం ఈ అవకాశం గురించే మాట్లాడుకుంటూ సోషల్ మీడియాలో భారీగా సందడి జరుగుతోంది. ప్రభాస్ నిజంగా Xలోకి వస్తే, అది అభిమానులకు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న క్షణంగా మారుతుంది. మరోవైపు, చాంపియన్ సినిమా టీమ్‌కు ఇది పెద్ద ప్రమోషన్‌గా మారే అవకాశం ఉంది. సినిమా విడుదలకు ముందే ఈ క్యాంపెయిన్ ద్వారా మంచి గుర్తింపు రావడం విశేషం.మొత్తానికి, ప్రభాస్ పేరు చాంపియన్ ప్రమోషన్‌తో కలవడం సినిమాపై ఆసక్తిని ఒక్కసారిగా పెంచింది. ఇప్పుడు అందరి దృష్టి ప్రభాస్ నిజంగా Xలో తొలి పోస్ట్ చేస్తారా లేదా అన్నదానిపైనే ఉంది.





# గూస్ బంప్స్ తెప్పిస్తున్న 'ది ఒడిస్సీ' ట్రైలర్!




'ఓపెన్‌హైమర్'తో ఆస్కార్‌ను కొల్లగొట్టిన గ్లోబల్ లెజెండరీ డైరెక్టర్ క్రిస్టోఫర్ నోలన్ తన తదుపరి విజువల్ వండర్ 'ది ఒడిస్సీ' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. గ్రీకు పురాణాల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 17న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.ఈ ట్రైలర్ చూస్తుంటే.. హోమర్ రాసిన పురాతన గ్రీకు మహాకావ్యం 'ది ఒడిస్సీ' ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది. ట్రోజన్ యుద్ధం ముగిసిన తర్వాత 'ఒడిస్సియస్' తన స్వస్థలమైన ఇథాకాకు చేరుకోవడానికి పదేళ్లపాటు సముద్రంలో ఎదుర్కొన్న సాహసోపేతమైన ప్రయాణం, గ్రీకు దేవతలు, రాక్షసులతో చేసిన పోరాటాన్ని నోలన్ తన స్టైల్‌లో చూపించబోతున్నారు. ఇందులో ఒడిస్సియస్‌గా మ్యాట్ డామన్ నటిస్తుండగా, ఇతర ప్రధాన పాత్రల్లో టామ్ హాలండ్ (కుమారుడు టెలిమాకస్‌గా), యాన్ హాత్వే (భార్య పెనెలోప్ గా) కనిపిస్తున్నారు. ఇంకా జెండయా, రాబర్ట్ ప్యాటిన్సన్ వంటి స్టార్లు ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు. ఈ సినిమాను పూర్తిగా సరికొత్త IMAX 70mm టెక్నాలజీతో చిత్రీకరించినట్లు తెలుస్తుంది.

# మళ్లీ కొత్త కాన్సెప్ట్‌తో రవిబాబు..!

క్రియేటివ్ డైరెక్టర్ రవిబాబు తాజాగా తన కొత్త సినిమా గురించి ఆసక్తికరమైన ప్రకటన చేశారు. ఇటీవల ఆయన దర్శకత్వంలో వచ్చిన ఏనుగు తొండం ఘటికాచలం సినిమ థియేటర్లకు కాకుండా నేరుగా ఈటీవీ విన్ ఓటీటీలో విడుదలైన విషయం తెలిసిందే. ఆ సినిమా తర్వాత ఇప్పుడు రవిబాబు మరో కొత్త ప్రాజెక్ట్‌ను ప్రకటించారు.ఈ కొత్త సినిమాకు సంబంధించిన ఒక కాన్సెప్ట్ పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఆ పోస్టర్ చాలా వింతగా, ఆసక్తికరంగా ఉండటంతో ప్రేక్షకుల్లో భారీ క్యూరియాసిటీ ఏర్పడింది. పోస్టర్‌ను చూస్తే ఇది ఒక క్రైమ్ థ్రిల్లర్ సినిమాగా ఉండబోతుందని అర్థమవుతోంది. రవిబాబు స్టైల్‌కు తగ్గట్టుగానే ఈ సినిమా కూడా భిన్నమైన కథతో ఉండబోతుందనే అంచనాలు పెరిగాయి. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను రేపు ఉదయం 10:30 గంటలకు వెల్లడించనున్నట్లు మేకర్స్ తెలిపారు. టైటిల్, నటీనటులు, అలాగే టెక్నికల్ టీమ్ వివరాలు అన్నీ ఒకేసారి ప్రకటించనున్నారు. దీంతో రవిబాబు అభిమానులతో పాటు సినీ ప్రేక్షకులు కూడా ఆ అప్డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను ఫ్లయింగ్ ఫ్రాగ్స్ సంస్థ, సురేష్ ప్రొడక్షన్స్ కలిసి నిర్మిస్తోంది. ఈ రెండు బ్యానర్లు కలిసి పనిచేయడం కూడా సినిమాపై అంచనాలను పెంచుతోంది. మంచి కంటెంట్‌తో పాటు క్వాలిటీ ప్రొడక్షన్ ఉంటుందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. రవిబాబు ఇప్పటివరకు భిన్నమైన కథలు, కొత్త ఆలోచనలతో సినిమాలు చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఈసారి కూడా ఆయన అదే తరహాలో ఒక కొత్త క్రైమ్ కథను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారని తెలుస్తోంది. రేపు రానున్న అధికారిక ప్రకటనతో ఈ సినిమాపై ఉన్న ఆసక్తి మరింత పెరగడం ఖాయం.



# నా బాడీ, నా ఇష్టం..

టాలీవుడ్ హీరోయిన్ల డ్రెస్సింగ్ స్టైల్ పై నటుడు శివాజీ చేసిన కామెంట్స్ దుమారం రేపుతున్నాయి. దండోరా మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ సందర్భంగా శివాజీ సంచలన వ్యాఖ్యలు చేశారు. పొట్టి బట్టలు కాకుండా, సంప్రదాయ దుస్తుల్లో లేదా చీరకట్టులో కనిపించాలని శివాజీ కామెంట్స్ చేశారు. అయితే ఈ వ్యాఖ్యల నేపథ్యంలో సింగర్ చిన్మయి ఇప్పటికే రియాక్ట్ కాగా, తాజాగా యాంకర్ అనసూయ కూడా స్పందించారు. నా శరీరం నా ఇష్టం... ఇది మీది కాదు, మేం ఇలాగే ఉంటాం అన్న రేంజ్ లో సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు అనసూయ. నటుడు శివాజీ చేసిన కామెంట్లకు కౌంటర్ గా అనసూయ ఈ పోస్ట్ పెట్టినట్లు తెలుస్తోంది. ఆయన పేరు ప్రస్తావించకుండా కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేసింది. ఈ ట్వీట్ క్షణాల్లోనే వైరల్ గా మారింది. ఇది చూసిన నెటిజెన్స్ రకరకాలుగా రియాక్ట్ అవుతున్నారు. శివాజీ పేరు పెట్టి, కౌంటర్ ఇస్తే బాగుండని అనసూయను కొంతమంది ట్రోల్ చేస్తున్నారు. ఇక మరి కొంతమంది అయితే, ఇన్నాళ్లకు అనసూయ కరెక్ట్ గా రియాక్ట్ అయ్యారని ప్రశంసిస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఇప్పటికే శివాజీ వ్యాఖ్యలపై చిన్మయి స్పందించారు. మేం చీరలు కాదు నువ్వు ధోతి, బొట్టు పెట్టుకో? అంటూ కౌంటర్ ఇచ్చారు.



# సంక్రాంతి బరిలో శర్వానంద్..



టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా, 'సామజవరగమన' ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కుతున్న హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'నారీ నారీ నడుమ మురారి'. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. టీజర్ ప్రారంభమే చాలా ఆసక్తికరంగా ఉంది. శర్వానంద్ హీరోయిన్ సాక్షి వైద్యను ప్రేమించి, పెళ్లికి సిద్ధమవుతాడు. అంతా సవ్యంగా సాగుతోంది అనుకున్న తరుణంలో.. అతని ఆఫీస్‌లోకి కొత్త టీమ్ లీడర్‌గా సంయుక్త మీనన్ ఎంట్రీ ఇస్తుంది. అయితే ఆమె మరెవరో కాదు, హీరోకి ఎక్స్‌గర్ల్‌ఫ్రెండ్. అయితే తన పెళ్లి ఆగిపోకుండా ఉండటానికి హీరో పడే పాట్లు, ఇద్దరమ్మాయిల మధ్య చిక్కుకుని అతను పడే ఇబ్బందులు నవ్వులు పూయిస్తున్నాయి. శర్వానంద్ కామెడీ టైమింగ్, ముఖ్యంగా సత్య మరియు సునీల్‌తో కలిసి చేసే హంగామా సినిమాపై అంచనాలను పెంచేసింది. ఏకే ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

# నటనకు సరిపోతానో? లేదో అనుకున్నా



స్టార్ హీరో రాజశేఖర్ కూతురిగా సినీ ఇండస్ట్రీకి వచ్చిన శివాత్మిక రాజశేఖర్ 'దొరసాని' మూవీతో హీరోయిన్‌గా పరిచయమైంది.ఆ సినిమా ద్వారా నటిగా మంచి ప్రశంసలు అందుకున్నప్పటికీ, స్టార్ కిడ్ అయినంత మాత్రాన ఆశించిన స్థాయిలో ఫేమ్ మాత్రం వెంటనే రాలేదు. అయితే విమర్శలను, అంచనాలను లెక్కచేయకుండా తనదైన మార్గంలో ముందుకు సాగుతూ నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలనే ఎంచుకుంటూ వచ్చింది. ఆమె కెరీర్‌లో టర్నింగ్ పాయింట్‌గా నిలిచిన చిత్రం 'రంగ మార్తాండ'. ఈ సినిమాలో శివాత్మిక నటనకు ప్రేక్షకులతో పాటు విమర్శకుల నుంచి కూడా విశేషమైన ప్రశంసలు లభించాయి. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో ఆమెకు కొత్త అవకాశాలు తలుపులు తెరుచుకున్నాయి.ఈ నేపథ్యంలో.. తాజాగా శివాత్మిక రాజశేఖర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా ఓ భావోద్వేగ పోస్టు చేసింది.ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో తనలో ఎన్నో సందేహాలు, ఆలోచనలు ఉండేవని ఆమె వెల్లడించింది. "ఒక నటిగా నా గురించి నేను ఆలోచించినప్పుడు చాలా ఆత్మపరిశీలన చేసుకుంటాను. నేను నటనకు సరిపోతానా లేదా, నేను చూడటానికి బాగున్నానా లేదా అనే విషయాలతో సహా కొట్లాది ఆలోచనలు నన్ను వెంటాడేవి" అని పేర్కొంది. అయితే అలాంటి సందర్భాల్లో తనపై అభిమానులు చూపించిన ప్రేమ, మద్దతే తనకు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందని శివాత్మిక తెలిపింది. "ప్రతిసారీ నాకు అలా అనిపించినప్పుడు మీరు నా గురించి అద్భుతమైన మాటలు చెబుతారు. నాపై నాకు నమ్మకం కలిగేలా చేసినందుకు మీ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు" అంటూ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపింది.

# ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం

## ఈజీఎస్ పేరు మార్పుపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వామపక్షాల నిరసన

**ఆదిలాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్న గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ప్రజా పోరాటాలతోనే కాపాడు కోవాలని వామప క్షాల నాయకులు ప్రజలకు పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక బస్టాండ్ ఎదుట ఈజీఎస్ పేరు మార్పు చేయడాన్ని నిరసిస్తూ సీపీఐ, సీపీఎం, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కొత్త పథకం బిల్లు ప్రతులను ధగ్ధం చేసి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు దర్శనాల మల్లేష్, సిర్రా దేవేందర్, జగన్ సింగ్ మాట్లాడు తూ... 2005 సంవత్సరంలో వామపక్షాల 64 మంది ఎంపీల బలంతో నాటి యూపీఏ ప్రభుత్వం మెడలు వంచి సాధించిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నేడు ఆర్.ఎస్.ఎస్ భావజాలంతో పని చేస్తున్న బీజేపీ ప్రభుత్వం పేదల, పేదలు, సన్న, చిన్న కారు రైతుల పొట్ట కొట్టే విధం గా ఉపాధి చట్టంలో మార్పులు చేసిందని మండిపడ్డారు. పని గ్యారంటీ అనే దానికి బదులుగా గ్యారంటీ లేని స్థితికి తెచ్చిందన్నారు. గాంధీ పేరును ఆర్.ఎస్.ఎస్ ఆదేశాల మేరకే తొలగించిందని ఆరోపించారు. జీ.రామ్.జీ పేరు పెట్టి పేదల కడుపు కొడతాము అంటే రామ్ జీ సైతం సహించడు అన్నసత్యాన్ని బీజేపీ గ్రహిస్తే మంచిదని హితవు పలికారు. పాత చట్టంలో 90 శాతం నిధులు కేంద్రం భరించాలని ఉంటే కొత్త పథకంలో కేంద్రం 60, రాష్ట్ర 40 శాతం భరించాలని మార్పులు చేసిందన్నారు. ప్రతీ ఏట పథకానికి నిధులు కోత విధిస్తు వస్తున్నదని మండి పడ్డారు. ఇప్పటికి 800 కోట్ల రూపాయల వేతన బకాయిలు ఉన్నాయని తెలిపారు. పేదలు పోరాటం చేసి చట్టాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీ సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, అన్నమొల్ల కిరణ్,



ఆత్రం కిష్ట న్న, మంజుల, రాములు, చంద్రమౌళి, వివిధ పార్టీ ల నాయకులు పాల్గొన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపా ధి పథకాన్ని మారుస్తూ జి రాంజీ పేరును చేర్చడంపై మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పట్టణంలోని గాంధీ పార్క్ లో గాంధీ విగ్రహం ముందు నిరసన తెలిపి జాతీయ రహదారిపై ధర్నా చేశారు. మహాత్మా గాంధీ పేరు ను తొలగించి రాంజీ పేరును పెట్టడం మహాత్మాగాంధీని విస్మరించడమేనని నాయకులు పిలుపునిచ్చారు. ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర పండుతుం దని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీల నాయకులు నందిరామయ్య రాజన్న ఎస్ఎన్ రెడ్డి రాజు పాల్గొన్నారు.

## పండుగలను సామరస్యంతో జరుపుకోవాలి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

ప్రజలు భక్తి మార్గంలో పండుగలను సామరస్యంతో జరుపుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం అధికారికంగా నిర్వ హించిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో అదికారులు క్రైస్తవ మత పెద్దలతో కలిసి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పండుగలను మత సామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. ఏసుక్రీస్తు శాంతి సందే శాన్ని ప్రజలకు బోధించారని, ప్రజలందరు పండగలను శాంతియుతంగా జరుపుకో వాలని సూచించారు. జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి ఆహ్మద్ నదీం, డీఏవో వెంకటి, తహసీల్దార్ రయాజ్ ఆలీ, డీసీసీ అధ్య క్షురాలు సుగుణ, నియోజకవర్గ ఇన్ చార్జి శ్యాంనాయక్, పీఏసీఎస్ ఛైర్మన్ ఆలీబీన్ ఆహ్మద్, రాజంపేట సర్పంచ్, ఉపసర్పంచులు బుర్స పోచయ్య, మామిడి లక్ష్మి, క్రైస్తవ మతపెద్దలు, పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ముగ్గురి రిమాండ్

**ఆదిలాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్‌లోని తెల్ల కల్లుబట్టిలో గంజాయి తాగి, అమ్ముతున్న ముగ్గురిని రిమాండ్‌కు తరలించినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. పట్టణానికి చెందిన ఒక మైనర్‌తో పాటు సయ్యద్ బిలాల్, కందెకర్ అన్వేష్‌లను అరెస్ట్ చేశారు. జిల్లాలో గంజాయి కట్టడికి కఠిన చర్యలు తీసుకుంటున్నామని సీఐ పేర్కొన్నారు.

## ఉత్కంఠ భరితంగా ప్రమాణ స్వీకారం

**నర్సాపూర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

నర్సాపూర్ మండలంలో గొల్లమాడ గ్రామ సర్పంచ్ ప్రమాణ స్వీకారం పోలీసు బందోబస్తు మధ్య ఉత్కంఠ భరితంగా సాగింది. మూడు ఓట్ల తేడాతో ఓడిపోయిన సమీప అభ్యర్థి కొన్ని రోజులుగా రీ కౌంటింగ్‌కు డిమాం డ్ చేస్తున్న నేపథ్యంలో సీఐ క్రిష్ణ ఆధ్వర్యంలో బందో బస్తు మధ్య వసంత ప్రమాణం స్వీకారం చేశారు.

# ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**ఖానాపూర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన క్రైస్తవ ఐక్యవేదిక క్రిస్మస్ వేడుకలను ఖానాపూర్‌లో మంగళవారం రాత్రి ఘనంగా నిర్వ హించారు. ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్, మండ లాల నుంచి వందలాదిగా క్రైస్తవులు పాల్గొన్నారు. కడెం, ఖానాపూర్ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం కనుల విందుగా సాగింది. కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు, తహసీల్దార్‌లు దయా నంద్, సుజాత రెడ్డిలు క్రైస్తవులను ఉద్దేశించి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రైస్తవుల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. డీసీసీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు త్వరలోనే క్రైస్తవులకు సీఎం ఆదేశాల మేరకు సమాధుల స్థలాల సేకరణకు కార్యాచరణ



సిద్ధం చేస్తామన్నారు. కార్యక్రమంలో జ్ఞాన ప్రకాష్, జర్నలిస్ట్ ఏసుదాస్, చిత్ర మిషన్ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ ఫౌండర్ చైర్మన్ నేత్ర వైద్య సహాయకురాలు చిత్రలత రెడ్డి మల్లలు క్రైస్తవులకు కానుకలు అందజేశారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, తహసీల్దార్ సుజాత రెడ్డి పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి

## బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్




**మంచిర్యాల, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివ ృద్ధి చెందుతాయని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాధ్ వెరబెల్లి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో నూతన గెలిచిన బీజేపీ సర్పంచులు, వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ నాయకుల, కార్యకర్తల సమావేశంలో రఘునాథ్ మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయమని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించామని, మున్సిపల్ ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గం అశోక్, గాజుల ముకేష్‌గౌడ్, వెంకటేశ్వర్‌రావు, కృష్ణమూర్తి, రమేష్, సంతోష్, రమేష్, శ్రీదేవి, శ్రీధర్ పాల్గొన్నారు.

## కేజీబీవీ ఎస్ఓలపై చర్యలు తీసుకోవాలి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ (కేజీబీవీ) హాస్టళ్లపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ప్రత్యేక అధికారులు (ఎస్ఓలు) విద్యార్థుల పట్ల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని డివైఎఫ్ఐ, కెవిపిఎస్ సంఘాల నాయకులు ఆరోపించాయి. జిల్లాలోని కేజీబీవీలలో పనిచేస్తున్న ఎస్ఓలు, ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని, హాస్టళ్లలో మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని పేర్కొన్నారు. ఎస్ఓలు పెట్టిందే మెనూ అంటూ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్న పరిస్థితి ఉందన్నారు. అధికారులు హాస్టళ్లకు తనిఖీలకు వచ్చినప్పుడు విద్యార్థులు నిజాలు చెబితే, ఆ విద్యార్థులపై ఒత్తిడి తెచ్చి బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయని తెలిపారు. ఇటీవల ఆసిఫాబాద్ కేజీబీవీలో సరైన భోజనం అందించకపోవడంతో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురై వాంతులు చేసుకున్నారని, కొందరికి జ్వరం తీవ్రంగా పెరిగి డెంగ్యూ లక్షణాలతో ఆస్పత్రిలో చేరినట్లు సమాచారం ఉందన్నారు. ఈ ఘటనను బయటకు రాకుండా ఎస్ఓలపై ఉన్నతాధికారులు కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అదే విధంగా వారం రోజులకే వాంకిడి కేజీబీవీలో ఎస్ఓ విద్యార్థులపై విచక్షణ రహితంగా వ్యవహరిస్తూ బూతులు తిట్టడమే కాకుండా వారి తల్లిదండ్రులపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు విద్యార్థులు ఆరోపించారు. ఈ పరిస్థితిని తట్టుకోలేక వాంకిడి మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట "ఈ ఎస్ఓ మాకొద్దు" అంటూ విద్యార్థులు ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. ఈన్ని ఘటనలు జరిగినప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారి, ప్రత్యేక అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని డివైఎఫ్ఐ, కెవిపిఎస్ నాయకులు విమర్శించారు. వాంకిడి కేజీబీవీలో విద్యార్థులపై అనుచితంగా ప్రవర్తించిన ఎస్ఓపై కఠిన చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని అన్ని కేజీబీవీ ఎస్ఓలను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో సోమవారం డివైఎఫ్ఐ, కెవిపిఎస్ సంఘాల ఆధ్వర్యంలో డిఆర్ఓ లోకేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని కేజీబీవీ ఎస్ఓలను బదిలీ చేస్తేనే విద్యార్థులకు న్యాయం జరుగుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గ నిఖిల్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ తదితరులు పాల్గొన్నారు.



# సంద్రోన్‌పల్లిలో ఘనంగా జాతీయ కిసాన్ దివస్




**మందమర్రి, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం సంద్రోన్ పల్లి రైతువేదికలో భారత మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జయంతి సంధ్భంగా జాతీయ కిసాన్ దివస్ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ రైతులకు వివిధ వ్యవసాయ పథకాలపై అవగాహన కల్పించారు. ఎంజిఎన్ఆర్ఇజిఏ పథకం పీక్ సీజన్‌లో వ్యవసాయానికి ఎలా ఉపయోగపడతాయో వివరించారు. ఈ బిల్ ద్వారా వ్యవసాయ పీక్ సీజన్‌లో గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు, వ్యవసాయానికి అవసరమైన మౌలిక వసతులు అభివ ృద్ధి చెందుతున్నాయన్నారు. అలాగే రబీ సీజన్‌కు సంబంధించి పంటల సాగుపై సాంకేతిక సూచనలు, సమతుల్య ఎరువుల వినియోగం, మట్టి పరీక్షల ప్రాధాన్యత గురించి రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయంలో నూతన పద్ధతులను అవలంబిస్తూ మంచి ఫలితాలు సాధించిన రైతులను ఈ సందరరేగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్. మహేష్, పి. సాధ్వి, వ్యవసాయ విస్తరణాధికారి ముత్యం తిరుపతి, మధు, గ్రామ సర్పంచ్ పొన్నాల, విద్యార్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# చలి గుప్పిట్లో ఏజెన్సీ గ్రామాలు

## వృద్ధులు, చిన్న పిల్లల ఆరోగ్యంపైనే తీవ్ర ప్రభావం

**ఆసిఫాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
కుమరం భీం ఆసిఫాబాద్ ఏజెన్సీ చలి గుప్పిట్లో చిక్కి గజగజ వణుకుతోంది. రెండు మూడేళ్లలో ఎప్పుడు లేనంతగా ఈ ఏడాది ఒక్క సారిగా వాతావరణం మారిపోవడంతో ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలు చలితో అవస్థలు పడిపోతున్నారు. ఉదయం తొమ్మిది గంటలైనా ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొని ఉంది. ముఖ్యంగా ఏజెన్సీ మండలాలైన సిర్పూర్ (యు), కెరమెరి, జైనూర్, లింగాపూర్, తిర్యాణి, వాంకిడి, ఆసిఫాబాద్ మండలాల్లో చలి తీవ్రత అత్యధికంగా ఉంది. పదిహేను రోజులుగా సిర్పూర్ (యు) మండలంలో రాష్ట్రంలోనే అత్యల్పంగా 4.8 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. తిర్యాణి మండలం గిన్నెధరిలో అత్యల్పంగా 7.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో ఆదివాసీలు రోజు వారి పనులకు వెళ్లేందుకు జంకుతున్నారు. శీతల గాలుల తీవ్రత వల్ల జలుబు, దగ్గు వంటి సీజన్ వ్యాధులు కూడా ప్రబలుతున్నాయి. ఇటు ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోనూ అత్యల్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.. ఈ పరిస్థితి రాబోయే రోజుల్లో తీవ్రతరం కావచ్చని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. చలి తీవ్రత నుంచి తప్పించుకునేందుకు ప్రజలు నెగళ్లతో ఉపశమనం పొందుతున్నారు. మధ్యాహ్న 12 గంటల వరకు కూడా చలిగాలులు వీస్తుండడంతో. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు కూడా మధ్యాహ్నం తరువాతే రావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

**మారుమూల గ్రామాల్లో పరిస్థితి..**
జిల్లాలోని 15 మండలాల పరిధిలో ఉన్న మారుమూల గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. రైతులు, రైతు కూలీలు రోజు వారి పనులు చేసుకునేందుకు కూడా బయటకు రాలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఉదయం పొగ మంచు కూడా విపరీతం కురుస్తుడడంతో చర్మ సంబంధ వ్యాధుల బారిన పడి చికాకులు ఎదుర్కొంటున్నారు. ఉదయం వేళల్లో పనులకు వెళ్లె రైతులు, రైతు కూలీలకు గాలిలో తేమ కారణంగా శ్వాస సంబంధమైన వ్యాధులు కూడా ఎక్కువగానే నమోదు అవుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా పత్తి తీసే సీజన్ కావడంతో రైతు కూలీలు పనులకు వెళ్లాలంటేనే భయపడాల్సిన పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. సాధారణంగా కూలీలు వ్యవసాయ క్షేత్రాలకు ఉదయం తొమ్మిది గంటలకు వెళ్లి సాయంతం ఐదు గంటల వరకు పని చేస్తారు. ప్రస్తుత పరిస్థితులతో పది, పదిన్నర గంటలు దాటితే తప్ప కూలీలు చేలకు రాక పోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఉదయం, రాత్రి వేళల్లో దూర ప్రాంతాలకు వెళ్లేవారు సైతం చలిదెబ్బకు తమ ప్రయాణాలను పగటి వేళలకు మార్చుకుంటున్నారు. ఉదయం తొమ్మిది, పది గంటలు దాటితే తప్పా కూరగాయల మార్కెట్‌లలో జనం కనిపించడం లేదు. వాతావరణంలో మార్పుల కారణంగా వృద్ధులు, చిన్న పిల్లల ఆరోగ్యంపైనే తీవ్ర ప్రభావం పడే అవకాశాలున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**వాతావరణ మార్పుల కారణంగా..**
వాతావరణంలో మార్పుల కారణంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఇస్నోఫిలియా వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతున్నట్లు వైద్యులు గుర్తించారు. చలితీవ్రత అధికంగా ఉన్న సమయంలో సరైన రక్షణ లేకుండా చలిగాలిలో తిరిగే వారిలోనే ఈ లక్షణాలు అధికంగా కనిపిస్తాయి. రక్తంలో ఎర్ర రక్త కణాల సంఖ్య పడిపోయి తెల్ల రక్త కణాలు పెరగడం వల్ల ఇస్నోఫిలియా ప్రభావం పెరుగుతుందని ఫలితంగా దీని భారిన పడిన బాధితులు దగ్గు, జల్బు వంటి అలర్జీలతో పాటు ఒంటిపై దురద, దద్దుర్లు రావడం వంటి సమస్యలకు గురవుతారు. ఏ మాత్రం అశ్రద్ద చేసినా రక్తంలో తేడా వల్ల వ్యాధి ముదిరి దీర్ఘకాలిక వ్యాధులకు దారి తీసే ప్రమాదం ఉంటుందని చెబుతున్నారు. చలి తీవ్రత పెరుగుతున్న కొద్ది 0-5 చిన్నారుల్లో శ్వాస సంబంధమైన సమస్యలు అధికంగా కనిపిస్తాయి. ముఖ్యంగా దగ్గు, జలుబు వంటి లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం అలసత్వం ప్రదర్శించినా ఆరోగ్యాన్ని దారుణంగా దెబ్బతీస్తాయి. శ్వాసకోశ సంబంధమైన రుగ్మతలు సోకే అవకాశం ఎక్కువగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. జ్వరం లక్షణాలు కనిపించక పోయినా చిన్న పిల్లలకు దగ్గు, జలుబు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.



### మెస్రం వంశస్తుల

## సర్పంచ్‌లకు సన్మానం

**ఉట్నూర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికల్లో సర్పంచులుగా ఎన్నికైన మెస్రం వంశస్తులను మంగళవారం సన్మానించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ మండలాల్లో మెస్రం వంశస్థుల నుండి సర్పంచ్ పదులకు పోటీ చేసి విజయం సాధించిన 18 మంది సర్పంచులను నాగోబా ఆలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, పీఠాధిపతి మెస్రం వెంకట్రావు మాట్లాడుతూ... ప్రజలు నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించారని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నూతన సర్పంచులకు సూచించారు.

### బాసర ఆలయానికి

## రూ 2.28 కోట్ల ఆదాయం

**ముథోల్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
దక్షిణ భారతదేశంలోని ఏకైక సరస్వతి నిలయమైన శ్రీ జ్ఞాన సరస్వతి బాసర అమ్మవారి ఆలయంలో దుకాణాలకు టెండర్ల వేలాన్ని మంగళవారం నిర్వహించారు. ఆలయ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వివిధ దుకాణాల నిర్వాణకు ఈ టెండర్ విధానంలో వేలంపాట నిర్వహించినట్టు ఆలయ నిర్వహణ అధికారి అంజనీ దేవి తెలిపారు. ఈ టెండర్లలో రూ.2.28 కోట్ల ఆదాయం సమకూర్చినట్టు ఆమె తెలిపారు. పారదర్శకంగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందన్నారు.

# గోదావరి దాటి వెళ్లిన పెద్దపులి



**మంచిర్యాల, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
గోదావరినది దాటి రామగుండం వైపు వచ్చిన పెద్దపులి ఎట్టకేలకు వారం రోజుల తరువాత తిరిగి గోదావరిదాటింది. సోమవారం రాత్రి గోదావరినది దాటి మంచిర్యాల జిల్లా రామారావుపేట ఓపెన్‌కాస్టు వైపు వెళ్లినట్టు ఫారెస్టు అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు గోదావరినదిలో పులి పాదముద్రలను గుర్తించారు. మరో వైపు సోమవారం రాత్రి ఇందారం, షెట్‌పెల్లి ప్రాంతాల్లో పులి సంచారాన్ని అక్కడి ఫారెస్టు అధికారులు గుర్తించారు. వచ్చిన వైపు నుంచే పులి వెనుదిరిగినట్టు తెలుస్తున్నది. తడోబ టైగర్ ఫారెస్టు నుంచి పులి వచ్చినట్టు భావిస్తున్నారు. గతంలో తడోబా నుంచి వచ్చిన పెద్ద పులిని శివ్వారం సమీపంలో వేటగాళ్లు చంపి చర్మం, గోర్లు తీయడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మళ్లీ పులి సంచారంతో రెండు జిల్లాల ఫారెస్టు అధికారులు ఆందోళనకు గురయ్యారు. ఈ నెల 14న మంచిర్యాల జిల్లా వైపు నుంచి గోదావరి దాటి మేడిపల్లి ఓసీపీ వైపు వచ్చిన పెద్దపులి మేడిపల్లి ఓసీపీ క్వారీ, అక్కడి నుంచి మల్యాపల్లి వైపు వెళ్లింది. మేకలు కాస్తున్న మహిళ పులి గుర్తించడంతో ఫారెస్టు అధికారులు అప్రమత్తమయ్యారు. మేడిపల్లి ఓసీపీ పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. లింగాపూర్ పరిసరాలకు వచ్చిన పెద్దపులి అక్కడి నుంచి తిరిగి రామారావుపేట వైపు వెళ్లినట్టు తెలుస్తుంది. మంగళవారం కాలిముద్రల ఆధారంగా గుర్తించినట్టు ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ సతీష్ కుమార్ తెలిపారు. మంగళవారం ఫారెస్టు డీఆర్‌ఓలు కొమురయ్య, దేవదాస్, ఎఫ్ఎస్ఓలు రహ్మతుల్లా, ఎనిమల్ ట్రాకర్లు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ధర్నా

**నిర్మల్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు సర్వే డబ్బులు ఇవ్వాలని పెండింగ్ వేతనాలు చెల్లించాలని అన్నిపీఏసీల ముందు ఆశ వర్కర్ల సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. పట్టణంలోని రామ్‌నగర్, బంగల్‌పేట్ బొప్పారం, బుజ్జి తదితర గ్రామాల్లో ధర్నా చేసిన ఆశ వర్కర్లు తమ డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సురేష్ కుమార్, చంద్రకళ, ఇంద్రమాల, గంగామణి, నాగమణి ఉన్నారు.





### ఆధ్యాత్మిక చింతనతో

## మానసిక ప్రశాంతత

**ఆసిఫాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఈ నెల 27న నిర్వహించనున్న అయ్యప్ప మండల మహా పడిపూజ మహెూత్సవానికి సంబంధించిన కరపత్రాన్ని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అయ్యప్ప భక్తులతో కలిసి మంగళవారం విడుదల చేశా రు. ఈ సందర్భంగా నిర్వహించనున్న మహా పడిపూజ , అన్న దాన కార్యక్రమాలకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి రూ.50 వేలు విరాళంగా అందజేసి తన భక్తిని చాటుకున్నారు.

## అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి



**నిర్మల్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో ఉన్న తమ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని కొత్త సర్పంచులు ఆ పథకాలను ప్రజలకు అందించాలని రాష్ట్ర మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. మంగళ వారం నిర్మల్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో కొత్తగా బాధ్య తలు స్వీకరించిన సర్పంచులు ఉప సర్పంచులు వార్డు సభ్యులు మంత్రిని కలిసి పుష్ప గుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులకు మంత్రి సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ధర్మాజీ రాజేందర్ శ్రీకాంత్ యాదవ్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోవాలి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**



మేకలు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని పశువుల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి మురళీ కృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో సర్పంచ్ గంగారాంతో కలిసి కార్యక్ర మాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా 1800 జీవాలకు ఉచితంగా నట్టాల నివారణ మందులను వేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది మోతిరాం, ప్రశాంత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పోటీ తత్వంతో ముందుకు వెళ్లాలి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**



విద్యార్థులు పోటీ తత్వంతో ముందుకు వెళ్లాలని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుకన్య అన్నారు. మంగళవారం జిల్లా మహిళా సాధికారత ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా వీర్ బాల్ దివాస్‌ను పురస్కరించుకొని విద్యార్థినిలకు వ్యాసరచన, ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి ఈనెల 30న జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో బహుమతులు అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు రాణి, రాజేశ్వరి తెలిపారు.




## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**జన్నారం, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ప్రజలు ఇళ్ల పరిసరాల పరిశుభ్రతను పాటించాలని జన్నారం మండలంలోని కిస్టాపూర్ గ్రామ సర్పంచ్ నరేష్ సూచించారు. జన్నారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళ వారం గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందరరేగా జన్నారం ప్రభుత్వ వైద్య సిబ్బంది స్థానిక ప్రజలకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఉన్నారు.

### అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

**చింతలమానేపల్లి, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని కర్జెల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన చౌదరి నారాయణ ఎన్నికల వాగ్ధానాన్ని నిలబెట్టుకున్నారు. ఎన్నికల్లో గ్రామస్థులకు ఇచ్చిన హామీ మేరకు సర్పంచ్‌గా పదవీబాధ్యతలు స్వీకరించిన వెంటనే ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టపనరే భూమి పూజ చేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీవాసులు సర్పంచ్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గణేష్, డోకే, లక్ష్మి నారాయణ, లక్మాజీ, తిరుపతి, శ్రీను, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన నాగోబా జాతర ప్రచార రథం

**ఇంద్రవెల్లి, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా జాతర ప్రచార రథం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ఆదివాసీలు సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి, ప్రచార రథాన్ని ఊరి పొలిమేర వరకు సాగనంపారు. ఈ నెల 28 వరకు వివిధ గ్రామాలలో ప్రచారం నిర్వహించి, 29న కేస్లాపూర్‌కు చేరుకుంటుందని మెస్రం వంశీయులు తెలిపారు. ఈ నెల 30 నుంచి గంగాజలం కోసం బయల్దేరనున్నట్లు వారు పేర్కొన్నారు.

## గ్రామీణ బ్యాంక్‌ను సందర్శించిన డిగ్రీ కళాశాల విద్యార్థులు

**ఆదిలాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ మరియు కామర్స్ డిగ్రీ కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగం విద్యార్థులు, ప్రిన్సిపల్ డా. అతిక్ బేగం ఆదేశాను సారం, వాణిజ్య శాఖ అధిపతి గణపతి రఘు ఆధ్వర్యం లో వినాయక చౌక్ వద్ద గల తెలంగాణ గ్రామీణ బ్యాంక్, మునిసిపల్ కాంప్లెక్స్ శాఖను క్షేత్ర పర్యటనలో భాగంగా సందర్శించారు. ముఖ్య కార్యనిర్వాహణాధికారి అప్పారావు బ్యాంకు సేవలు, కార్యకలాపాలు, వివిధ ఖాతాలు, రుణాల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రకాంత్, కార్తీక్, రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# సైబర్ ఉచ్చులో పడకండి: ఎస్సై సర్దాజ్ పాషా



**బెజ్జూర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
నేటి సాంకేతిక యుగంలో స్మార్ట్ ఫోన్ ఎంత అవసరమో.. అంతే ప్రమాదకరమని బెజ్జూర్ ఎస్సై సర్దాజ్ పాషా హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'సైబర్ నేరాలపై అవగాహన' కల్పించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ అమాయక ప్రజల ఆశలను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని పాపన్నపేట్ గ్రామానికి చెందిన ఓ యువకుడు ఇటీవల వాట్సాప్ గ్రూపుల్లో వచ్చిన ఒక గుర్తు తెలియని లింక్ను క్లిక్ చేయడంతో తద్వారా 4 లక్షల రూపాయలను పోగొట్టుకున్నాడని, మర్తీడికి చెందిన ఓ యువకుడు గత కొన్ని సంవత్సరాల క్రితం 6 లక్షలు పోగొట్టుకున్నారు. కుంటల మాన పెల్లికి చెందిన ఓ ప్రభుత్వ ఉద్యోగి రూ.3 లక్షలు పోగొట్టుకున్నట్టు వెలుగులోకి వచ్చాయి. ఇలా డాటా మీర్ అనే యాప్‌తో మండలంలోని ఎంతోమంది వ్యాపారులు సైతం లక్షల రూపాయలు పోగొట్టుకొని నష్టపోయారు. సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ డబ్బులు మాత్రం రికవరీ కాలేదని బాధితులు తెలుపుతున్నారు. సదరు వ్యక్తి ఫోన్ పేలో హిస్టరీ చెక్ చేయడంతో తెలియని అకౌంటులకు 4 లక్షల రూపాయలు నాలుగు సార్లుగా తర్జుమా చేయబడ్డాయని ఎస్సై వివరించారు. క్షణాల్లో మాయం కావడంతో బాధితుడు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నాడని తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో కష్టపడి పని చేయండి



**నిర్మల్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
సర్పం చ్ ఎన్నికల్లో నిర్మల్ జిల్లాలో బిజెపి మద్దతు దారులు గెలుపొందిన స్ఫూర్తిఓ వచ్చే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో మెజార్టీ స్థానాల దక్కిం చుకోవాలని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం సారంగాపూర్ మండ లం హను మాన్ తండా గ్రామ సర్పంచ్ పవర్ పుష్పలత జ్ఞానేశ్వర్, మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ పవర్‌రాజేష్ ఉప సర్పంచ్ ప్రహ్లాద్ తో పాటు పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించా రు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపే విలాస్, కంకేట సర్పంచ్ సోహెబ్, చెన్న రాజేశ్వర్ పాల్గొన్నారు. అంతకుముందు వివిధ గ్రామాల సర్పంచులు ఎమ్మెల్యేలను సన్మానించారు.

# 28, 29 తేదీల్లో టీఎస్ యూటీఎఫ్ సమావేశం



**వాంకిడి, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఈ నెల 28, 29 తేదీల్లో జనగామలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాల పోస్టర్లను మంగళవారం స్థానిక పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ వాంకిడి పాఠశాల ఆవరణలో మండల అధ్యక్షులు బండే హరీష్, ప్రధాన కార్యదర్శి నాగరాజుఆవిష్కరించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ 28న ఉపాధ్యాయుల మహా ప్రదర్శనతో కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ సమావే శాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నటరాజ్, టీఎస్ యూ టీఎఫ్ వాంకిడి మండల కమిటీ సభ్యులు, సీనియర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యువకులు దేశ రక్షణలో ముందుండటం అభినందనీయం

**ఆదిలాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
యువకులు దేశ రక్షణలో ముందుండటం అభినందనీయమని ఆదిలాబాద్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. అగ్ని, వాయు ఎయిర్ ఫోర్స్‌లో ఉద్యోగాలు పొందిన విద్యార్థులు మాజీ మున్సిపల్ ఛైర్మన్ జోగు ప్రేమేందర్‌ను శాంతినగర్‌లోని ఆయన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా వారిని సాదరంగా ఆహ్వానించి అభినందనలు తెలియజేశారు.



## సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలి

### జిల్లా వైద్యాధికారి సీతారాం

**ఆసిఫాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో గర్భిణీలకు సాధారణ ప్రసవం జరిగేలా చుడాలని జిల్లా వైద్యాధికారి సీతారాం సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులతో మంగళవారం సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ గర్భిణులకు హెచ్ఐవీ, సికిల్‌సెల్ పరీక్షలు తప్పనిసరిగా చేయలన్నారు. అవసరమున్న వారికే స్కానింగ్ చేయాలని సూచించారు. సమావేశంలో అయా ఆసుపత్రుల వైద్యులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారం.. వెంటనే రాజీనామా

**ముథోల్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
తానూరు మండలం నందిగాం గ్రామం మూడవ వార్డు సభ్యుడుగా గెలిచిన నాగేశ్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాజీనామా చేశాడు. ఉపాధి నిమిత్తం విదేశానికి వెళ్లాల్సినందున బాధ్యతా యుతమైన పదవిలో ఉండి ప్రజలకు న్యాయం చేయలేనని తన రాజీనామా పత్రాన్ని ఎంపీడీవో శ్రీధర్‌కు అందజేశాడు.

## సొంత గూటికి చేరిన మాజీ సర్పంచ్

**భీంపూర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
భీంపూర్ మండల కేంద్ర మాజీ సర్పంచ్ లింబాజి, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ పెట్టె ప్రలోభాలకు బీఆర్ఎస్ కార్యకర్తలు మోసపోవద్దని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నాగయ్య, మాజీ జడ్పీటీసీ సుధాకర్, మాజీ ఎంపీపీ సంతోష్, నాయకులు కెమ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ గంగయ్య, నితిన్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జంగుబాయి ఉత్సవాలకు ఏర్పాట్లు చేయండి

## ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**కెరమెరి, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

జంగుబాయి ఉత్సవాలకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చే యాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళ వారం మండలంలోని హట్టి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అధికారులు, గిరిజన సంఘాల నాయకుల తో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జంగుబాయి ఉత్సవాల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలన్నారు. సుదుర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గిరిజనుల ఆరాధ్య దైవం జంగుబాయి ఉత్సవం సంప్రదాయబద్ధంగా నిర్వహించాలన్నారు. జనవరి 17 వరకు ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొం టారన్నారు. పారిశుధ్యం, హైపోక్లోరైడ్ ద్రావణం పిచికారీ చేయడం నిరంతరం జరగాలన్నారు. వైద్య శిబిరాల ఏర్పాటుతో అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచి నిరంతర వైద్యసేవలు అందించాలన్నారు. సమగ్ర గిరిజనాభివ ృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మట్ మాట్లాడుతూ నీటి సరఫరా, మరుగు దొడ్లు అవసరమైన మేరకు ఏర్పాటు చేయాలని, వాహనాల పార్కింగ్ రోడ్డుకు ఇరువైపులా మొక్కలను తొలగించే విధంగా చుడాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని నిరంతరం విద్యుత్ సరఫరా చేయలన్నారు. నెలరోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భక్తులు బస చేయడానికి రెండు షెడ్లు ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరగా త్వరలోనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఐటీడీఏ పీవో పరందోళి సమీపంలో ఉన్న జంగుబాయి దేవస్థానాన్ని సందర్శించి భక్తులను, కమీటి సభ్యులను, నాయకులను ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ చిత్తరంజన్, డీసీసీ అధ్యక్షురాలు, ఆత్రం సుగుణ, డీడీ రమదేవి, తహసీ ల్దార్ సంతోష్ కుమార్, కమిటీ సభ్యులు ఆత్రం లక్ష్మణ్ పాల్గొన్నారు.

# కలెక్టరెట్ ఎదుట ఆదివాసుల ధర్నా






**ఆదిలాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

తుడుం దెబ్బ ఆధ్వర్యంలో మంగళవారం ఆదివాసులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేసారు. కుమ్రంభీం కాలనిలో నివసిస్తున్న ఆదివాసులను కులం పేరుతో దూషిస్తూ, అవమానపరుస్తూ చంపి వేస్తామని రాత్రి సమయంలో కాలనీకి వచ్చి బెదిరిస్తున్న కళ్లెం భుమారెడ్డి ,తిప్ప నారాయణ, డేవిడ్, సురేష్ అగర్వాల్, మల్లేష్ , మరో ప్రముఖ న్యాయవాది లపై 302, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి ఆదివాసీలను రక్షిస్తూ ప్రభుత్వ భూములను కాపాడాలని డిమాండ్ చేసారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులైనా కళ్లెం భూమ రెడ్డి, తిప్పనారాయణ, డేవిడ్, సురేష్ అగర్వాల్, మల్లేష్, మరో ప్రముఖ న్యాయవాదిలు కొమరం భీం కాలనీ చుట్టు పక్కల రాత్రి కార్లలోవచ్చి బహిరూమీకి వెళుతున్న స్త్రీ

### కుమ్రం భీం కాలనీ ఆదివాసులను భయపెడుతున్న దుండగులను శిక్షించాలని డిమాండ్

పురుషులకు ఆపి గోండ లంజలరా లంజ కొడుకులరా మీ సంగతి చూస్తాం ఈ పక్కన భూమి మాది ఇది కూడా మాదే రేపో మాపో ఇక్కడి నుంచి వెళ్లి పోవాలి లేదంటే మీ సంగతి మీ నాయకుల సంగతి ఏదో ఒక రోజు చెప్పవలసి ఉంటుంది మర్యాదగా గుడిసెలు ఖాళీ చేసి వెళ్ళిపొండి అంటూ బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఈ విషయం లో జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేయడం జరిగిందని అయినా మళ్లీ రాత్రి సమయంలో వచ్చి ఈ రకంగా బెదిరిస్తున్న వీరిపై కేసు నమోదు అరెస్ట్ చేయాలని తుడుం దెబ్బరాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడెం నగేష్ పేర్కొన్నారు. కుమ్రం భీం కాలనిలోఆదివాసులు నివసిస్తున్న ఇంటి స్థలాలకు పట్టాలు,నీళ్లు కరెంటు విద్య వైద్య రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేసారు. ధర్నా కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు పెందుర్ దాది రావు,ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్,మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గోడం రేణుక,జిల్లా ప్రధాన కార్యదర్శి ఉయిక ఇందిర,ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పేందుర్ సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి సలాం వరుణ్, కనక గణేష్,మర్సకోలా అశోక్‌అత్రం గణపతి,కుంర జ్ఞానేశ్వర్,మర్సకోలా భరత్,సోయం లలితా బాయి,చహకటి అనుసుయ బాయివేట్టి పర్బతాబాయి,సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శిదర్శనాల మల్లేష్,సిపిఐ జిల్లా కార్యదర్శి సిర్గా దేవెందర్,బిఎస్పీ సీనియర్ నాయకులు గద్దల శంకర్,పిడిఎస్ యు జిల్లా ప్రదాన కార్యదర్శి మడావి గణేష్‌తో పాటు ఆదివాసి ప్రజా ప్రతినిధులు ఆదివాసి పటేళ్లు వివిధ సంఘాల నాయకులు విద్యార్థి యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ అభివృద్ధికి

# అధికారుల చర్యలు ప్రశంసనీయం

## నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ ప్రత్యేక అధికారి శిల్పా రావు

**నిర్మల్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ అభివృద్ధికి అధికారులు చేపట్టిన చర్యలు అభినందనీయమని నితి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ ప్రత్యేక అధికారి శిల్పా రావు అన్నారు. మంగళవారం పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ సందర్శన చేసినందున జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులతో కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ, పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ లో చేపట్టిన పనులు బాగున్నాయని అన్నారు. రానున్న రోజుల్లో మరింత మెరుగ్గా అధికారులు సమన్వయంతో పని చేసి పెంబి బ్లాకు సమగ్రంగా అభివ ృద్ధి చేయాలని తెలిపారు. పెంబి బ్లాకు అభివ ృద్ధికి ఎటువంటి సహకారం కావాలన్న అందించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, అధికారుల సమన్వయంతో, పెంబి ప్రజల భాగస్వామ్యం, కింది స్థాయి సిబ్బంది చర్యల వల్ల పెంబి బ్లాకును అభివ ృద్ధి చేస్తున్నామని చెప్పారు. పెంబి బ్లాకును సందర్శించినందుకు ప్రత్యేక అధికారికి, కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. కలెక్టర్, అధికారులు ప్రత్యేక అధికారిని శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలు అందించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, డీఈవో భోజన్న, పశు వైద్య శాఖ అధికారి బాలిక్ అహ్మద్, ఎల్డీఎం రామ్ గోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY




### జాతీయ స్థాయి రీసెర్చ్ అవార్డు

# అందుకున్న డా.కత్తెరసాల శ్రీనివాస్

**ఆసిఫాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

భారత ప్రభుత్వ సాంస్క ృతిక శాఖత్రినేత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి రీసెర్చ్ ఆర్టికల్ రైటింగ్ పోటీలో ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగానికి చెందిన రీసెర్చ్ అసోసియేట్ డా.కత్తెరసాల శ్రీనివాస్ జాతీయ స్థాయి రీసెర్చ్ అవార్డును పొందారు. మాజీ ప్రధాని వాజపేయ్ శతజయంతి సందరరేగా హైదరాబాద్‌లోని కేశవ మెమోరియల్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా ఆయనకు జాతీయ అవార్డు, రూ. 10,000 నగదు, ప్రశంసా పత్రం అందజేశారు. వికసిత్ భారత్ 2047 అటల్ విజన్ ఫర్ ఇంక్లూజివ్ అండ్ సస్టైనబుల్ డెవలప్మెంట్ అంశంపై రాసిన పరిశోధనా వ్యాసానికి ఈ అవార్డు లభించింది. తలోడి గ్రామానికి చెందిన డా.శ్రీనివాస్ ఉస్మానియా వర్సిటీ నుంచి పీహెచ్డీ పూర్తి చేశారు. ప్రస్తుతం ఓయూ సోషియాలజీ విభాగంలో రీసెర్చ్ అసోసియేట్‌గా పనిచేస్తున్నారు.



### పోలీస్ స్టేషన్ నుంచి పరారైన

# దుర్గం ట్రస్ట్ ఛైర్మన్ శేఖర్

**ఆదిలాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

పోలీస్ స్టేషన్ నుంచి కాంగ్రెస్ నేత పరారయిన ఘటన ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాలు ఆదిలాబాద్ రిమ్స్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని గతేడాది ఆదిలాబాద్ రూరల్ మండలం అంకోలి గ్రామానికి చెందిన బాధితుడు మెస్రం రాహుల్ వద్ద నుంచి రూ. 40 వేలు వసూల్ చేసిన ఘటనలో బాధితుడి ఫిర్యాదు మేరకు కాంగ్రెస్ నేత దుర్గం ట్రస్ట్ ఛైర్మన్‌ను టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా పోలీస్ స్టేషన్‌లో విచారణలో ఉన్న దుర్గం శేఖర్ బాత్రూమ్‌కు వెళ్ళి వస్తానని చెప్పి పరార్ అయినట్లు సీఐ నాగరాజ్ తెలిపారు.